పునర్ముద్రిత లఘు గ్రంథాలు

ప్రపంచ తెలుగు మహాసభలు

27 - 29, డిసెంబరు, 2012

# తెలుగు నిఘంటు వికాసం

రచన

వెలగా వెంకటప్పయ్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి

పొట్టి శ్రీరాములు
తెలుగు విశ్వవిద్యాలయం

Blank Page

పునర్ముద్రిత లఘు గ్రంథాలు

# తెలుగు నిఘంటు వికాసం

వెలగా వెంకటప్పయ్య

ప్రపంచ తెలుగు మహాసభలు

27-29 డిసెంబర్, 2012, తిరుపతి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం
హైదరాబాద్

తెలుగు నిఘంటు వికాసం

రచయిత : వెలగా వెంకటప్పయ్య

Telugu NighanTu Vikaasam
Writer : Velaga Venkatappaiah

**ISBN** : 81-86073-356-5

© పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

ప్రచురణల సంఖ్య : 498

వెల : **రూ. 20/-**

ప్రతుల సంఖ్య : **5000**

ప్రథమ ముద్రణ : **ఏప్రిల్, 1975**

ద్వితీయ ముద్రణ : **డిసెంబరు, 2012**

ప్రతులకు : **సంచాలకులు**
ప్రచురణల విభాగం,
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ - 500 004.

---

ముద్రణ : **శ్రీసాయి ప్రోసెస్, నారయణగూడ,** హైదరాబాదు

యన్. కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాదు

ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్



# నాంది

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒక్క వేదిక పైకి తీసుకు వచ్చేందుకు, తెలుగు ప్రభలను దశదిశలా వ్యాపింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2012 డిసెంబర్ 27 నుండి 29 వరకు ఏడుకొండలవాడి ఆవాసమైన తిరుపతి పుణ్య క్షేత్రంలో అత్యున్నత స్థాయిలో తెలుగు మహాసభలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ఉన్న తెలుగు వారందరూ పరస్పరం భావ వినిమయం చేసుకోవడానికీ, తెలుగువారు తమ గత చరిత్రను సంస్మరించుకుంటూ, ఉత్కృష్టమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికో ఈ మహా సభలు ఎంతగానో దోహదం చేస్తాయని మేము విశ్వసిస్తున్నాం.

తొలి ప్రపంచ తెలుగు మహాసభలు జరిగి 37 సంవత్సరాలు గడిచాయి. అయితే ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ మహాసభలను నిర్వహించడానికి చొరవ చూపలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ప్రజాజీవితాన్ని ఎలా మెరుగుపరచాలీ, తెలుగు వారి వైభవాన్ని ఎలా పరిరక్షించాలీ అనే దృష్టితో పనులు చేపడుతోంది. తెలుగువారి నిర్వహణ సామర్థ్యాన్ని ఇటీవల జరిగిన జీవ వైవిధ్య సదస్సులో కూడ ప్రభుత్వం నిరూపించింది. ఈ నేపథ్యంలోనే ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించడానికి సమాయత్తమైంది.

ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరిణామాలు సంభవించాయి. వీటి నేపథ్యంలో బహుభాషా దేశమైన మన భారత దేశంలో తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మొదలైన విషయాల్లో జరిగిన కృషి గురించి, జరగవలసిన కృషి గురించి మనం చర్చించవలసింది ఎంతో ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో మన తెలుగు భాష ఉనికిని కోల్పోకుండా పరిరక్షించేందుకు, తెలుగు ఔన్నత్యాన్ని నలుదిశలా చాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. నిత్యం ప్రజల హితం కోరి, ప్రజల అభీష్టాలను నెరవేర్చేందుకు, తెలుగు జాతి దేశ విదేశాల్లో తలెత్తుకు తిరిగేలా చేసేందుకు అవిరళ కృషి చేస్తున్న మా ప్రభుత్వం, తెలుగు తేజం కాంతులు వెదజల్లేలా ఈ మహోజ్వలమైన సభల నిర్వహణకు పూనుకొంది. ఈ సభలలో సదస్సులు, తెలుగు వారి కళా ప్రదర్శనలు, చేతివృత్తుల ప్రదర్శనలు, లలితా కళా వైభవాన్ని చాటే కార్యక్రమాలు, రాష్ట్రేతర, విదేశాంధ్రుల సమావేశాలు, మొదలైన ఎన్నో అంశాలతో పాటు పుస్తక ప్రచురణ కూడ పెద్ద ఎత్తున చేపడుతున్నాం. అందులో భాగంగానే ఈ లఘుగ్రంథాల ప్రచురణ జరుగుతుంది.

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహాసభల సందర్భంగా ప్రచురించే లఘు గ్రంథాలు పాఠకుల ఆదరణ పొందగలవని ఆశిస్తున్నాం.

కిరణ్ రెడ్డి

**(ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి)**

ముఖ్యమంత్రి

**V. VASANT KUMAR**, B.Sc.,(Ag.),M.B.A.
Minister for Tourism & Culture, Archeology & Museums,
Archives & Youth Services & Sports, N.C.C.
Government of Andhra Pradesh

Room No. 501, 5th Floor,
J-Block, A.P. Secretariat,
Hyderabad-500 022.
Phone : 040-23454168, 23450541
Fax : 040-23450899



# ప్రస్తావన

తెలుగువారు తెలుగు నేలపై 37 ఏళ్ళ విరామం తర్వాత చేసుకుంటున్న పండుగ ప్రపంచ తెలుగు మహాసభలు. మన సంస్కృతిని నలుదిశలా వ్యాపింప జేస్తున్న తెలుగు వారందరూ ఒక్కచోట చేరి, తెలుగు దనాన్ని పంచు కునేందుకు, తెలుగు పరిమళాలు వెదజల్లేందుకు ఉద్దేశించిన సన్నివేశం ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగు వారి సంస్కృతి బహుముఖీనమైంది. అందులో భాష, సాహిత్యం, చరిత్ర, లలితకళలు, జానపద, గిరిజన విజ్ఞానం వంటి ఎన్నో అంశాలున్నాయి. వీటన్నిటి గురించి విశ్లేషించుకుని, వాటిని పరిరక్షించడం, పోషించడం, పరివ్యాప్తి చేయడం ప్రభుత్వం తన విద్యుక్త ధర్మంగా భావిస్తున్నది.

ఈ బృహత్తరమైన బాధ్యతని నెరవేర్చే సంకల్పంలో భాగంగానే "ప్రపంచ తెలుగు మహాసభల" నిర్వహణకు ప్రభుత్వం నడుము కట్టింది. అతి తక్కువ వ్యవధిలో అత్యంత సమున్నత స్థాయిలో తలపెట్టిన ఈ మహాసభలకు దేశ విదేశాల నుంచి తెలుగువారు స్వాగతం పలుకుతున్నారు. అత్యధిక సంఖ్యలో ఈ సభల్లో పాల్గొంటున్నారు.

తెలుగు వారందరూ ఒక్కచోట సమకూడి, తమ గురించి చర్చించుకుని, భవిష్యత్తుకు బాటలు వేసుకునే క్రమంలో మన గురించి మనం మరోసారి తెలుసుకునేందుకు, వివిధ రంగాల్లో మనం సాధించిన దాన్ని పునశ్చరణ చేసేందుకు ఈ సభల సందర్భంగా సదస్సులు, లఘుగ్రంథాల ప్రచురణ, ప్రత్యేక సంచికల ముద్రణ,

వివిధ అంశాల్లో ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

తెలుగువారిది ఘనమైన చరిత్ర, అత్యున్నత సంస్కృతి. అయితే కాలంతో పాటు అభివృద్ధి పథంలో నడుస్తున్న తెలుగువారు ఎప్పటి కప్పుడు తమ సంస్కృతిలోకి కొత్త నీరును ఆహ్వానించడం సహజం. ఈ "పాతకొత్తల మేలు కలయికే" ఒక జాతిని నిత్యచైతన్యంతో నింపుతుంది. ఈ విధంగా కొత్త దనాన్ని ఆహ్వానిస్తూనే, మన గతవైభవాన్ని విస్మరించకుండా కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. ఇవన్నీ ఈ ప్రపంచ తెలుగు మహాసభల్లో చర్చకు రానున్నాయి. అందరం కలిసి, తెలుగుదనాన్ని పరిరక్షించుకునే ప్రయత్నం చేయవలసిన తరుణం ఆసన్నమైంది.

వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని తెలుగువారి భాష, సాహిత్యం, సంస్కృతి, పౌరజీవనం తదితర అంశాలపై లఘుగ్రంథాలను నిష్ణాతుల చేత రచింపజేసి ప్రచురించే గురుతర బాధ్యతను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, తెలుగు అకాడమీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్వర్తిస్తున్నాయి. తెలుగు ప్రజలు కలకాలం ఉపయోగించుకునే విధంగా ఈ పుస్తక ప్రచురణ జరుగుతోంది. వీటిని పాఠకులు, తెలుగు భాషాభిమానులు, పండితులు ఆదరిస్తారని విశ్వ సిస్తున్నాను.

వ. వసంతకుమార్

**(వట్టి వసంతకుమార్)**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
POTTI SREERAMULU TELUGU UNIVERSITY

**ఆచార్య ఎల్లూరి శివారెడ్డి**
ఉపాధ్యక్షులు

లలిత కళాక్షేత్రం,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.

# నివేదన

ఇన్నేళ్ళ తరువాత ప్రపంచ తెలుగు మహాసభలు జరగడం తెలుగు భాషా సాహిత్యాభిమానులకు, సంస్కృత ప్రియులకు, వివిధ రంగాలలో నిష్ణాతులైన మేధావులకు ఆనంద ప్రదమైన అంశం. 1975లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల ఉత్తేజం తోనే 1985లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది. తెలుగు విశ్వ విద్యాలయం ఈ రాష్ట్రంలోను, భారత దేశంలోను, విదేశాలలోను ఎన్నో సభలు, సమావేశాలు నిర్వహించింది. భాషా సాహిత్య సంస్కృతుల్ని దృష్టిలో ఉంచుకొని అనేక గ్రంథాలను వెలువరించింది. తెలుగు విశ్వవిద్యాలయం అప్పటి సాహిత్య అకాడమీ నిర్వహించిన పాత్రను చాలా వరకు బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నది. విస్తరణ సేవా విభాగాన్ని అకాడమీల విభాగంగా మార్చి దానికి సంబంధించిన కార్యక్రమాలను చేపడుతున్నది. నిధుల కొరత వల్ల కొన్ని కార్యక్రమాలను అనుకున్న స్థాయిలో చేయలేకపోతున్నాం.

ఈ నాలుగవ ప్రపంచ మహాసభల సందర్భంగా తెలుగు విశ్వ విద్యాలయం తన వంతు బాధ్యతను స్వీకరించింది. భారత దేశంలో పదిచోట్ల సన్నాహక సభలు ఇప్పటికే అధిక భాగం నిర్వహించింది. 1975లో మహాసభల సందర్భంగా ప్రచురించిన 30 లఘు గ్రంథాల్ని పునర్ముద్రిస్తున్నది. మరొక 50 గ్రంథాలను ప్రత్యేకమైన అంశాలమీద రాయించి ఈ మహాసభల సందర్భంగా విడుదల చేస్తున్నది. ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిచేత ప్రామాణిక గ్రంథాలను రాయించాలన్నది మా విశ్వవిద్యాలయం ఆశయం. నిజంగా ఇంత స్వల్ప సమయంలో గ్రంథ రచన చేసి సహకరించిన రచయితలకు మా ధన్యవాదాలు. ఈ గ్రంథాల ప్రచురణకు ఆర్థిక సహకారం అందించిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గౌరవనీయులు మాన్యశ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి, సాంస్కృతిక శాఖామాత్యులు, మాన్యశ్రీ వట్టి వసంతకుమార్ గారికి, సంబంధిత ప్రభుత్వాధికారులకు మా విశ్వవిద్యాలయం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పరంపరలో 1975 నాటి మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముద్రించిన శ్రీ వెలగా వెంకటప్పయ్య "తెలుగు నిఘంటు వికాసం" అనే గ్రంథాన్ని పునర్ముద్రిస్తున్నాం. గ్రంథముద్రణ కార్యక్రమంలో చేదోడు వాదోడుగా ఉన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె.ఆశీర్వాదం గారికి ఆచార్య సి.మృణాళిని గారికి, ఆచార్య డి. మునిరత్నం నాయుడు గారికి అభినందనలు.

(ఎల్లూరి శివారెడ్డి)

# ముందుమాట

ఎన్నో ఏళ్ళుగా అనుకొంటున్న ప్రపంచ తెలుగు మహాసభలు జరుగనున్న పర్వసమయం ఆసన్నమవుతున్నది. ప్రపంచంలోని తెలుగువారి ప్రతినిధులందరిని ఒకచోట సమీకరించవలెనని పెద్దలందరూ కన్న కలలు ఫలిస్తున్న శుభసమయమిది. రాబోయే ఉగాది రెండు వేల అయిదు వందల సంవత్సరాల తెలుగుజాతి చరిత్రలో మరపురాని మధురఘట్టము కాగలదు.

క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దికి చెందిన శాతవాహన రాజుల కాలం నుండి తెలుగు ప్రజలకు విశిష్టమైన చరిత్ర ఉన్నది. భారతదేశంలో తెలుగు మాట్లాడే ప్రజలు దాదాపు ఐదు కోట్లకు పైగా ఉన్నారు. హిందీ మాట్లాడేవారి తరువాతి స్థానం తెలుగువారిది. బౌద్ధ పూర్వయుగం నుంచి ఇటీవల బ్రిటీష్ సామ్రాజ్య పరిపాలనా యుగం వరకూ తెలుగువారు పెద్ద ఎత్తున ప్రపంచం నలుమూలలకూ వలస వెళ్ళడం జరిగింది. అట్లా వెళ్ళిన తెలుగువారు తమ భాషా సంస్కృతి సంప్రపదాయాలను ఆయా జాతీయ జీవన విధానాలతో మేళవించి, వాటిని సుసంపన్నం చేస్తూ వున్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన లక్ష్యం తెలుగు ప్రజల, తెలుగు అభిమానుల ప్రతినిధులను ఒక వేదిక మీద సమావేశపర్చడం. జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక రంగాలలో తెలుగువారు చేయవలసిన కృషిని గూర్చి చర్చించి, నిర్ణయించుకోవడానికీ, తద్వారా వివిధ చైతన్య స్రవంతులను ఏకోన్ముఖం చేసి మన సాంస్కృతిక సంబంధాలను ధృడతరం చేసుకోడానికి ఈ మహాసభలు దోహదకారులు అవుతవి. అంతేకాక ఈ మహాసభలు ఆర్ద్రమైన భావ సమైక్యతకు ప్రాతిపదికలై తెలుగుజాతిని సమైక్యం చేయగలవనీ, ఆ విధంగా జాతీయ అభ్యుదయానికి తోడ్పడగలవని విశ్వసిస్తున్నాను.

1975 ఏప్రిల్ 12వ తేదీన తెలుగు ఉగాది రోజున ప్రారంభమై ఒక వారం రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో వివిధ దేశాల నుంచీ, వివిధ రాష్ట్రాల నుంచీ, యునెస్కోవంటి అంతర్జాతీయ సంస్థల నుంచి విచ్చేసిన ప్రముఖులు,

ప్రతినిధులుగానో, పరిశీలకులుగానో పాల్గొంటారు. ఈ మహాసభల సమయంలో చర్చాగోష్ఠులు, ప్రదర్శనలు, ప్రచురణలు మొదవలైన కార్యక్రమాలు జరుగుతాయి. దేశ విదేశాలలోని తెలుగువారి సంస్కృతి, తెలుగు భాషా సాహిత్యాల కళల అభివృద్ధి, వైజ్ఞానిక సాంకేతిక ప్రగతి మొదలైన విషయాలపై చర్చాగోష్ఠులు జరుగుతవి. తెలుగువారి సాంస్కృతిక వైభవాన్ని వివిధ కోణాల నుంచి ప్రస్ఫుటం చేసే ఒక ప్రదర్శన ఏర్పాటు అవుతున్నది. తెలుగువారి సమగ్ర స్వరూపాన్ని సందర్శించడానికి వీలైన సంగ్రహాలయాన్ని మ్యూజియంను స్థాపించడానికి ఈ ప్రదర్శన బీజభూతమవుతుంది. తెలుగు వారి సంస్కృతిని నిరూపించే సాంస్కృతిక కార్యక్రమాలు వారం రోజులపాటు సాగుతవి. తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలను విశదం చేసే ప్రత్యేక సంచికలు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో విడురదల అవుతాయి. ఈ కార్యక్రమాలలో భాగమే ఈ గ్రంథ ప్రచురణ.

తెలుగు ప్రజల భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మొదలైన వివిధ రంగాలలో సాధించిన ఘన విజయాలను విశదం చేసే గ్రంథాలు అనేకం ఈ మహాసభల సమయంలో విడుదల అవుతాయి. ఈ గ్రంథాలను రచించి, సకాలంలో మాకు అందించిన రచయితలందరకూ నా కృతజ్ఞతలు. తెలుగువారి విశిష్టతలను విశదం చేసే ఈ గ్రంథాలు సహృదయులందరి ఆదరణ పొందగలవని విశ్వసిస్తున్నాను. అయితే, ఇంత మాత్రం చేసిన ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలు సఫలం కాగలవని నేను అనుకోవడం లేదు. చేయవలసినది ఇంకా యెంతో వుంది. ఈ మహాసభల సందర్భంగా నెలకొల్పబడనున్న 'అంతర్జాతీయ తెలుగు విజ్ఞాన సంస్థ' మహాసభల ఆశయ సాధనకు పూనుకోవడమేకాక జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేయగలదని నమ్ముతున్నాను.

**జలగం వెంగళరావు**

అధ్యక్షులు

ప్రపంచ తెలుగు మహాసభలు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | వైదిక నిఘంటువులు | 1 |
| 2. | లౌకిక నిఘంటువులు | 3 |
| 3. | తెలుగు నిఘంటువులు | 3 |
| 4. | పద్య నిఘంటువులు | 5 |
| 5. | అకారాది నిఘంటువులు | 7 |
| 6. | మాండలిక పదకోశాలు | 12 |
| 7. | పదప్రయోగ కోశాలు | 14 |
| 8. | నిఘంటు ప్రత్యేకతలు | 16 |
| 9. | ద్విభాషా నిఘంటువులు | 19 |
| 10. | తెలుగు-ఇంగ్లీషు-తెలుగు | 19 |
| 11. | తెలుగు-సంస్కృతం-తెలుగు | 24 |
| 12. | తెలుగు-హిందీ-తెలుగు | 27 |
| 13. | తెలుగు-ఉర్దూ-తెలుగు | 28 |
| 14. | మరికొన్ని భాషల నిఘంటువులు | 29 |
| 15. | పలు భాషలు | 30 |
| 16. | పదసూచికలు | 31 |
| 17. | పర్యావలోకన | 31 |
| 18. | విషయ నిఘంటువులు | 34 |
| 19. | సమగ్రాంధ్ర నిఘంటువులు | 39 |
| 20. | అనుబంధం-1 | 41 |
| | అనుబంధం-2 | 44 |

# వైదిక నిఘంటువులు

భాషకు కోశం, రాజ్యాధిపతికి ధనాగారం కావాలంటాడు. కోశం భాషకు ప్రామాణికత్వాన్ని పెంపొందిస్తుంది. స్థిరత్వాన్ని చేకూర్చుతుంది. అవ్యవస్థను తగ్గిస్తుంది. భాషా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి తోడ్పడుతోంది. కోశం అంటె పదాలకు అర్థాలను చెప్పే పట్టికలని స్థూలంగా సరిపోట్టుకోరాదు. అది మన భాషా సంస్కృతీ సంపదను సమ్యగ్రుచిరంగా సందర్శించడానికి వినియోగపడే అఖండ భాండాగారం. అందుచేతే కోశవాన్ ఆచార్య; కోశాన్ని చదివినవాడు పండితుడు అనే సంస్కృత సూక్తి. కోశమైనా చూడు అథవా దేశమైనా చూడు అనే కన్న సూక్తి వాడుకలోకి వచ్చాయి. విజ్ఞానాన్ని సముపార్జించడానికి విషయాలు తెలుసుకోడానికి కోశాన్నయినా చూడాలి లేదా దేశాన్నయినా సందర్శించాలని సూక్తి తాత్పర్యం. ఈ రెండూ లేనిది వ్యక్తి ముందుకు పోలేదని భావన.

కోశానికి అనుశాసనం, అభిధానం, నిఘంటువు అనేవి పర్యాయ పదాలు. వీటిలోకి నిఘంటువు అనే పదం అత్యంత ప్రాచీనమైనది సంస్కృత మౌలికమైనది. తొలుత వైదికపరంగానే వాడబడింది[1]. పాణిని అనంతరం లౌకికార్థంలో కూడ వాడబడుతూ వచ్చింది. వేదాలెప్పుడుద్భవించాయనేది ఇదమిత్థంగా నిర్ణయించడానికి వీలులేని అంశం. అయితే వీటి ప్రవచనా కాలం క్రీస్తుపూర్వం 1000 సంవత్సరాల ప్రాంతంలో ఉండవచ్చునని సుప్రసిద్ధ చరిత్రకారుదు ఆర్.డి.మజుందార్ అభిప్రాయం[2]. వైదిక హృదయం నిబిడీకృతమైయున్న వేదాలు వందలు, వేల సంవత్సరాలు వాగ్రూపంలోనే మానవుని జ్ఞాపకశక్తికి, మేధాశక్తికి నికషోపలాలుగా నిలువ ఉన్నాయి. అపౌరుషేయాలైన వేదాలలోని వాగర్థాలు, వ్యుత్పత్తులు కొందరకు తెలియడం లేదు. ఈ లోపాన్ని పూరించేందుకు యాస్కుడు వైదిక నిఘంటువును వ్రాశాడు. పాణిని యాస్క శబ్దనిరూపణ విషయంలో తన అష్టాధ్యాయిలో యస్కాదిభ్యోగోత్రే(11-4-65) అని వ్రాయడంచేత యాస్కుడు పాణినికంటె- అంటే

క్రీ.పూ. నాలుగో శతాబ్దానికి పూర్వంవాడని వూహించబడుతున్నది. యాస్కుడు తన వైదిక నిఘంటువులో వేదాల్లోని అర్థాలను మాత్రమే తెలియజేయడమేగాక, శబ్దాల వుత్పత్తులను గురించీ, దేవతలను గురించీ మెండుగా చర్చించాడు[3]. వైదిక నిఘంటువునే నిరుక్తం అంటారు భావితరాలలోని నిఘంటు నిర్మాణానికి యిది మార్గదర్శకం అయింది. యాస్కుని నిఘంటువే ప్రపంచ భాషల్లోకెల్లా తొలి నిఘంటువని లాక్షణికుల అభిప్రాయం.

కానీ మన సంస్కృత భాషకన్న ముందే చైనీయులు నిఘంటువు తయారు చేసినట్లు ఒక వాదం ఉంది. పురాతత్త్వశాఖ వారి త్రవ్వకాలలో బయల్పడిన సుమేరియన్ నాగరికతకు చెందిన మట్టిబిళ్ళలపై సుమేరియన్ పదాలకు సెమిటెక్, అస్సీరియన్ భాషలలో అర్థాలు గలవట. ఈ బిళ్ళలు ఆ ప్రాచీన నాగరికతకు, భాషాయోషకు చెరగని గురుతులు. ఆ కాలంనాటి కొన్ని బిళ్ళలు నేటికీ బ్రిటీష మ్యూజియం (లండన్)లో భద్రపరచబడినాయి. ఇవి క్రీస్తుపూర్వం ఐదు వేల సవత్సరాలనాటివని కొందరి తలంపు.

నిఘంటువు అనే పదం వైదికార్థంలో లౌకికార్థంలో వేరు వేరు ఛాయలలో భావాలను కలిగి ఉంది. "సమామ్నాయ స్సమామ్నాత: నవ్యాఖ్యాతవ్య: తమియం సమామ్నాయం నిఘంటవ ఇత్యాచక్షతే అని నిరుక్తం చెబుతూ ఉంది. వేద మంత్రార్థాలను తెలియజేస్తున్నవి నిగమములుగాను, నిశ్చయంగా అర్థజ్ఞానాన్ని కలిగించేవిగాన నిఘంటువులుగానూ, మర్యాదతో పఠించపడేవి కావున సమాహంతువులనీ, వేద మంత్రాల నుంచి యేర్చి కూర్చబడినవి కావున సమాహర్తువులనీ పిలువబడుతున్నాయి. ఈ సమాహంతువులు, సమాహర్తువులు, నిఘంటువులు వర్ణవిపర్యయ వర్ణవ్యాప్త్యాది నిరుక్త లక్షణాన్ని అనుసరించి అత్యంత పరోక్ష వృత్తిలో నిఘంటువులుగా వ్యవహరింపబడుతున్నాయి[4]. ఇది వైదికార్థం. ఇవన్నీ నైఘంటిక, నైగమ దైవత కాండలతో ఋషులలోని పర్యాయ పదార్థాలను, వ్యుత్పత్తులను వివరించడానికి బాగా తోడ్పడ్డాయి.

## లౌకిక నిఘంటువు

వైదిక భాషకు భిన్నమైనది లౌకిక భాష. ఇందు నిఘంటువు అనే పదానికి అర్థమిలా చెప్పబడింది: 'ని' అనే ఉపవర్గం మొదట 'త్యు' అనే ప్రత్యయం చివర చేరినట్టి 'ఘటి' ధాతువు నుండి నిఘంటు శబ్దోత్పత్తి జరిగిందని చెబుతారు. ని-నితరాం=లెస్సగా, ఘణ్పయతి-భాషయతి=చెప్పునట్టిది అని భావం. అనగా నిఘంటువు స్పష్టంగా, సూటిగా అర్థం చెప్పేదని తాత్పర్యం. నిఘంటువులో అర్థబోధన ప్రధానం. తొలుత సంస్కృత భాషలో వాడి, వర రుచి మొదలైనవారు శ్లోక రూపంలో లౌకిక భాషలో నిఘంటువులను వ్రాసిరి. వీటివలన ప్రభావితుడై అమరుడు నామలింగానుశాసనం తయారుజేశాడు. ఆ తర్వాత హేమచంద్రుని అభిధాన చింతామణి, పురుషోత్తమ దేవుని త్రికాండ శేషము, కాత్యుని అంగ విశేషవిధి మొదలైన అనేక నిఘంటువులు అవతరించాయి. ముఖ్యంగా ధాతువు అర్థాన్ని శబ్దరూప నిష్పత్తిని తెలియజేసే వ్యాకరణాలు వెలువడిన తర్వాతే నిఘంటు నిర్మాణం హెచ్చుగా జరిగిందని భాషావేత్తల ఊహ.

## తెలుగు నిఘంటువు

తెలుగు భాషలో నిఘంటువులు తొలుత పద్య రూపంలో, ఆ తర్వాత అకారాది క్రమంలో వెలువడ్డాయి. అకారాది నిఘంటువులనే గద్య నిఘంటువులు అని గూడ అంటారు. పద్య నిఘంటువులలో పదాలు, వాటి పర్యాయ పదాలు, నానార్థాలు అన్నీ ఛందోబద్ధమైన కవిత్వ రూపంలో ఉంటాయి. దీనికి తోడుగా అకారాది క్రమంలో పట్టిక ఉన్నపుడు దీనిని ఉపయోగించడానికి కొంతవరకు వీలవుతుంది. తెలుగు భాషనభ్యసించే వారికి పదజాలమంతా కంఠతా రావాలనే ఒక ప్రలబలమైన అకాంక్షతో యీ నిఘంటువుల బయలుదేరాయి. భాషలో వచ్చిన నవీన పరిణామాల దృష్ట్యా యిటీవలి కాలంలో పద్య నిఘంటువుల ప్రభావం బాగా బాగా తగ్గిపోయింది.

తెలుగు పద్య రచనపై సంస్కృత శ్లోక ప్రభావం ఉన్నట్లుగానే పద్య నిఘంటువులపై సంస్కృతంలో శ్లోక రూపంలో ఉన్న కోశాల ప్రభావం ఎంతో

ఉంది. అభిధాన చింతామణికి హేమచంద్రుడు వ్రాసిన వ్యాఖ్య ప్రకారం సంస్కృత భాషలో వాసుకి, వ్యాడీ, ధనపాలుడు, వాచస్పతి మొదలైనవారు తొలి శ్రస్త్రని నిఘంటుకర్తలు, కాత్యుడు, అమరుడు, దుర్గదాసుడు, భాగురి, శాశ్వతుడు, యాదవుడు రెండవ శ్రేణికి చెందినవారు. వీరందరూ క్రీ.శ. 16వ శతాబ్దానికి పూర్వమే నిఘంటు రచన చేసిన ప్రజ్ఞానిధులు.

రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో వైయాకరణులు, పౌరాణికులు మహాకవులు, తార్కికులు-విద్యా విలసన గోష్ఠి సుఖోపవిష్టులయి ఉన్నారని నన్నయభట్టు చెప్పినప్పటికీ నాడుగాని, ఆ తర్వాత అయిదారు వందల సంవత్సరాల పిదప గాని తెలుగులో నిఘంటువు వెలువడలేదు. ఆ కాలంలో మహా కవులందరు సంస్కృత నిఘంటువుల ఛాయలలోనే తమ గ్రంథాలను రూపొందించారు. సంస్కృత సమ పదాలను సంస్కృత నిఘంటువుల నుండి గ్రహిస్తూ, అచ్చిక పదాలను మాత్రం తమకు తోచిన ఆంధ్ర గ్రంథాల నుండి గ్రహిస్తూ వచ్చారు. కాగా ఆంధ్ర ప్రబంధాలందు కాననగు తత్సమ పదాలు చాల వరకు ఆంధ్ర నిఘంటువులలో కానరాకున్నవి[5]. కొన్ని సందర్భాలలో తెలుగు నిఘంటుకర్తలు సంస్కృత నిఘంటుకర్తలు ఉపయోగించిన అర్థాలనే యథాతథంగా తీసుకోవడం జరిగింది. అందుచేత ఆ అర్థాలు తెలుగు భాషలో యిమడక, తెలుగుతనాన్ని సమకూర్చుకోక ప్రచారాన్ని పొందలేకపోయినవి. సుప్రసిద్ధ భాషావేత్త గిడుగు వెంకట సీతాపతిగారు చెప్పినట్లు మారుతున్న భాషకు తగినట్లు నిఘంటువులు కనీసం ప్రతి యిరవై సంవత్సరాల కొకసారి సంస్కరణ జరగాలి[6]. అలా జరిగినప్పుడే నిఘంటువులు సజీవ భాషకు యోగ్యమైన ప్రాతినిధ్యం వహిస్తాయి. కనుక నిఘంటు పరిష్కరణకు ముందు యింతకుముందు వెలువడిన నిఘంటువుల సమగ్ర పరిశీలన, అర్థ వివరణ ఛాయల సమీక్ష, నూతన పదాల సేకరణ మొదలైన పనులన్నీ శాస్త్రీయంగా జరిగినప్పుడే ఆ పని సాధ్యమౌతుంది. నిఘంటువుల ప్రయోజనాన్ని తెలుసుకొనేందుకు, వాటిని నిర్మించిన అవసరాన్ని గుర్తించేందుకు నేటివరకు తెలుగులో వెలువడిన భాషా నిఘంటువుల, విషయ నిఘంటువుల పరిచయం అవసరంగా కనిపిస్తుంది.

# పద్యనిఘంటువులు

సంస్కృత సాహిత్యంలోని సుమ సౌరభాలను స్వీకరించిన గణవరపు వెంకటకవి 1684 ప్రాంతంలో వెంకటేశాంధ్రము[39] అనే పద్య నిఘంటువును వ్రాసి యీ నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టాడు. అమరసింహుని నామలంగాను శాసనం యిందుకు ఊతాన్నించింది. "పంకజాప్త నీకాశ వెంకటేశ" అనే మకుటంతో అష్టోత్తర శత సంఖ్యలో యిందు సీస పద్యాలున్నాయి. దీన్ని శతక నిఘంటువు అంటారు. సర్వ లక్షణ శిరోమణి అని పిలుస్తారు.

"అమరం నెమరుకు రావాలి" అనే ధోరణి ఆ రోజులలో హెచ్చుగా ఉండేది కనుక పద్య నిఘంటువులకు ప్రాపకం బాగా ఉన్నది. పైడిపాటి లక్ష్మణకవి ఆంధ్ర నామ సంగ్రహం[12-16] తయారుచేశాడు. దేవ మానవ స్థావరాన్ని తిర్యఙ్నానార్థ వర్గులు కలిగిన యీ పద్య నిఘంటువు విశేష ప్రచారాన్ని పొందింది. 1940లోనే బెందగిరి నాగయ్య గారి వ్యాఖ్యతో యిది ప్రచురింపబడింది[13]. ఆ తర్వాత నేదునూరి గంగాధరం[21], తేవప్పెరుమాళ్లయ్య, చెన్నుబొట్ల వెంకటేశ్వర్లు మొదలైన పలువురు పండితులు టీకా తాత్పర్యాలను అనేకాది పట్టికలను సమకూర్చి పెట్టారు. లక్ష్మణ మంత్రి పేర రచింపబడిన నానార్థ నిఘంటు కర్త గూడ పైడిపాటి లక్ష్మణ కవి ఒకరే కావచ్చునీ, యీ నిఘంటువు వారి అముద్రిత ఆంధ్ర భాషా రత్నాకరంలోని ఒక ఆశ్వాసం కావచ్చని టేకుమళ్ళ కామేశ్వరరావు గారి ఊహ[7]. ఆంధ్ర నామ సంగ్రహంలో కొన్ని పదాలు వదలివేయబడ్డాయని 18వ శతాబ్దం మూడో పాదానికి చెందిన ఆడిదము సూరకవి ఆంధ్ర నామ శేషాన్ని[20] రచించాడు. 1740-60 ప్రాంతానికి చెందిన కస్తూరి రంగకవి సాంబ నిఘంటువును[31-40] రూపొందించాడు. ఈ మూటిని లక్షణకర్తలు నిఘంటుత్రయం 21-25 అంటారు. ఈ మూడు నిఘంటువులు వెంకటేశాంధ్రము ఆదిగా గల నిఘంటువులలోని పదజాలాన్ని పఠించి సిపి బ్రౌన్ అకారాది క్రమంలో అమర్చి కర్కంబ్బాడి నిఘంటువు[59]ను తయారు చేయించాడు. ఇది అముద్రితం.

తెలుగు నిఘంటు వికాసం

హాస్య వ్యంగ్య రచనాధురీణుడు కవి చౌడప్ప ఒక పద్య నిఘంటువును సీసాలలో మూస పోశాడు[31]. ఇది తొలుత మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగార బులిటెన్‌లో ప్రచురింపబడింది. కాని పుస్తక రూపంలోకి రాలేదు. ఇందు రాయలసీమ ప్రాంతాలలో వాడుకలో ఉన్న దేశీ శబ్దజాలం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. 1769-79 ప్రాంతంలో పుదుకోటను పాలించిన కోటి రఘునాథనాయకుని ప్రేరణలతో కోటి వెంకటాచార్యుడు ఆంధ్ర భాషార్ణవం[29] రచించాడు. దీనికి అమరం ఛాయలున్నందున, 3 కాండలు కలిగి ఉన్నందున దీన్ని ఆంధ్ర అమరం అంటారు. పూర్తిగా కంద పద్యాలతో సుప్రసిద్ధ శతకకర్త అమలాపురపు సన్యాసినాయుడు సర్వాంధ్రసార సంగ్రహాన్ని రచించాడు[33]. ఇది అముద్రితం. విశాఖపట్నం జిల్లా పాచిపెంట జమీందారు త్యాడ పూసపాటి వీరపరాజు ఆంధ్ర పదాకరాన్ని[27] 1836 ప్రాంతంలో సిద్ధం చేశాడు. ఆ తర్వాత ప్రగడపు వారి కందాలు ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో అచ్చయినాయి. ఈ శతాబ్దంలో వెలువడిన పద్య నిఘంటువులలో భద్రాచల రామభక్తులలో అగ్రగణ్యుడైన తూము రామదానకవి ఆంధ్ర పద నిధానాన్ని[26] రచించాడు. ఇది అచ్చ తెలుగు పద్య నిఘంటువున. ఇందలి నానార్థ వర్గం విశిష్టమైనది. పద్య నిఘంటువులలో విస్తృతమైనది. కలవటాల జయరామారావు గారి జయరామనానార్థ నిఘంటువు[22]. దీన్ని నిడదవోలు వెంకటరావు గారు పరిష్కరించారు. ఇది అముద్రితం. ఇవిగాక నానార్థాల విషయంలో సీతారామ సోమయాజిగారి నానార్థ నిఘంటువు[36] కోగంటి దుర్గామల్లికార్జున రావుగారి నానార్థ శతకం37, రొంపిచర్లవాసి నానార్థ శివశతకం, ములుగు చంద్రమౌళి శాస్త్రిగారి నానార్థదీపిక యీ కోవలో ఉన్నాయి. పద్య నిఘంటువుల్లో ఒక ప్రత్యేకతతో రూపొందించిన రామాయణ కృష్ణమామాత్యుని దేశ్య నామార్థకోశం[33] ఎన్నదగినది. ఇందు తెలుగు పదాలకు ప్రాకృత, ద్రావిడ భాషలలోనే పర్యాయ పదాలు కలవు.

మొత్తం మీద యీ పద్య నిఘంటువుల తెలుగు భాష సామాన్య ప్రజానీకానికి చేరువవుతున్న తొలి రోజుల్లో, పీఠాధిపతుల నుంచి విద్యాబోధన పాఠశాలల పరంగా ప్రారంభమైన తొలి రోజులలో యివి ఎంతగానో ఉపకరించాయి. ఆ నాటి అవసరాలను అవి తీర్చగలిగాయి.

## ఆకారాది నిఘంటువులు

గత శతాబ్ది తొలి పాదంలో దేశంలోని విద్యా వ్యవస్థలో అపూర్వమైన మార్పులకు అంకురార్పణ జరిగింది. ఆంగ్ల విద్యా విధానం స్థిరపడుతూ దేశ భాషలపై తన ప్రభావం ప్రసరిస్తూ వచ్చింది. "భారతదేశానికి సరస్వతి యిచ్చిన వరం ఆంగ్ల భాష" అని రాజాజీ అన్నట్లుగా యీ భాష మన దేశంలో సాంఘిక, రాజకీయ, ఆర్థిక అన్ని రంగాలను కొత్త మలుపుకు త్రిప్పింది. ఆంగ్లొశాగ్జన్ కాలం నుంచీ ప్రారంభమైన ఆంగ్ల నిఘంటు రచనా విభాగంలో 18వ శతాబ్ది అంతానికి రాబర్ట్ కాంగ్రే(1604), నథానియెల్(1721) డాక్టరు శామ్యూల్ జన్సాన్(1755), జాన్ వెస్లి మొదలైన భాషావేత్తలు తన నిఘంటు ముఖపత్రాన్ని (టైటిల్ పేజ్) యీ విధంగా తీర్చిదిద్దాడు".

The complete English Dictionary, explaining most of those hard words which are found in the best English writers. By a lover of good English and common sense. N.B: The author assures you that he thinks this is the best English dictionary in the world.

ఈ ఆంగ్ల నిఘంటువులు, వాటి రచనా విభాగం, పదాల అమరిక భారతీయ భాషలపై ప్రభావాన్ని చూరగొన్నవి. 1786-1833 సం. మధ్య కాలంలో ఎథీనియన్ డెమెట్రియన్ గలోనోన్ అను విదేశీ విద్వాంసుని ప్రోత్సాహంలో నొక కాశీ పండితుడు 25 వేలు సంస్కృత పదాల పట్టికను అకారాది క్రమంలో తయారుచేశాడు. ఈ పట్టిక 1828-1857 మధ్య కాలంలో ప్రకటింపబడిన తొలి అకారాది సంస్కృత నిఘంటువు. రాజా రాధాకాంతదేవుని శబ్ద కల్పద్రుమ (1821-1857) నిర్మాణానికి తోడ్పడింది. ఇంతకు పూర్వం శ్లోక నిఘంటువులలో చెప్పబడని ధాతువులు యిందు ఎన్నో ఉదహరింపబడ్డాయి. ఇది కేవలం లౌకిక వాఙ్మయాన్ని దృష్టిలో ఉంచుకొని తయారు చేయబడింది కనుక యిందు వైదిక పదాలను జారనీయలేదు.

దాదాపు యిదే సమయంలోనో, మరికాస్త ముందో మచిలీపట్నానికి చెందిన సంస్కృతాంధ్ర భాషల్లో ఉద్దండ పండితుడు. ఉత్తమ సంస్కారి మామిడి వెంకటాచార్యులు 1816లోనే ఆంధ్ర దీపిక అనే తొలి తెలుగు అకారాది నిఘంటువును తయారు చేశాడు. భారతీయ భాషల్లో యిదే తొలి అకారాది నిఘంటువు అంటే ఆశ్చర్యం లేదేమో!

ప్రాచీన కావ్యాల గ్రంథస్థమైన పదాలకు మాత్రం పరిమితమైన యీ నిఘంటువు 1848లో అచ్చు ముచ్చటను అలరించింది. దీన్ని గురించి బ్రౌన్ తన తెలుగు ఇంగ్లీషు నిఘంటువులో యిలా వ్రాశాడు.

"The Dipica ఆంధ్ర దీపిక A Dictionary of Telugu explained in Telugu written by Mamidi Venkaiah at Machilipatnam. It was completed in the year 1816. a duodecimo edition of this book was printed at Madras in 1848: but is far from faithful. The Dipica gives a mere selection of the words used in Telugu poetry. the ordinary Telugu of common life is but slightly noticed". (C.P. Brown's Telugu English Dictionary: Page VIII;1852 Edition)

దీని తొలి ముద్రణ ప్రతి నేడు ఎక్కడా లభించడం లేదు. దీని రెండో ముద్రణను 1872 సంవత్సరంలో చుండూరు రంగనాయకులు శ్రేష్ఠి ప్రచురించి గ్రంథకర్తగా తన పేరు ఉంచుకున్నాడు. ఇది 1895 సంవత్సరంలో నాలుగవసారి ముద్రితమైంది. రెండు, నాలుగు ముద్రణాల ప్రతులు యిప్పుడు తమిళనాడు ఆర్‌కివ్స్‌లో భద్రంగా ఉన్నాయి. 1965 సంవత్సరంలో మచిలీపట్నం, వాసవీ గ్రంథ ప్రచురణ సమితి తరఫున శుద్ధ చైతన్య స్వామి ఆంధ్ర దీపికను పరిష్కరించి ప్రచురించారు. దీనిలో మొదటినాలుగు ముద్రణాల ప్రసక్తి ఎచ్చట లేదు. ఇది యింతకుముందు ప్రచురణకంటే రెండు రెట్లు పెరిగింది. ఈ పెరుగుదల ఏ తీరుగా జరిగింది, ఎవరి పరంగా జరిగింది వివరణ లేదు. దీనిపై కొంత పరిశోధన జరగవలసి ఉంది. ఆంధ్ర దీపికకు అనుబంధంగా ఓరుగల్లు పదజాలం[58] సిద్ధమైనది. దీని కర్త గూడ మామిడి

వెంకటాచార్యులు కావచ్చని పండితుల ఊహ. దీని ప్రతి యిప్పుడు మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో లభ్యమౌతున్నది.

ఈ నిఘంటువు యిచ్చిన స్ఫూర్తిని, తనకు గల అసాధారణమైన పాండితీ ప్రకర్షను మేళవించి, ఆంధ్ర ధాతుమాల[58]ను సిద్ధం చేసుకొని, తన పైన ఒక నూతన విధానంలో వచన రచనా ధురీణుడు చిన్నయసూరి అకారాది నిఘంటు రచనను తలపెట్టాడు. ఆంధ్రుల దురదృష్టవశాత్తూ అసంపూర్తిగానే నిలచిపోయింది. ఈ నిలచిపోయిన మూడు సంపుటాల వ్రాతప్రతులు కొంత కాలం వరకు కాకినాడ, ఆంధ్ర సాహిత్య పరిషత్ కార్యాలయంలో పదిలంగా ఉండి, యిటీవల చీకటి కోణాల్లోకి చొచ్చుకొనిపోయాయి.

తెలుగు భాషా విస్తృతికి ప్రయోగ ప్రాతిపదిక గల ఒక నిఘంటువు అవసరమని భావించి మద్రాసులో తెలుగు పండితులుగా ప్రసిద్ధి చెందిన బహుజనపల్లి సీతారామాచార్యులు అలఘు కౌముది[46], బాల చంద్రోదయం, వైకృత దీపిక, విభక్తి చంద్రిక, మొదలైన 'మినీ' నిఘంటువులను ముందు సిద్ధం చేసి, ప్రయోగాలను తనకు తోచిన కావ్యాల నుంచి సేకరించి ఉదాత్తమైన రీతిలో శబ్ద రత్నాకరాన్ని సిద్ధం చేశాడు. 1885లో తొలిసారిగా దీన్ని దేశ భాషా గ్రంథకరణ సమితివారు ప్రచురించారు. 1951లో వెలువడిన ఏడో ముద్రణలో పరిశోధనా పరమేశ్వర నిడవోలు వెంకరావుగారు 5000 కొత్త పదాలను చేర్చారు. దీని లోపాల మాట ఎలా ఉన్నా తెలుగు సాహిత్యంలో విశేషాదరణ పొందిన, పొందుతున్న నిఘంటువు శబ్ద రత్నాకరం.

ఇంతకుపూర్వం వెలుగులోకి వచ్చిన నిఘంటువులు అచ్చ తెలుగు పదాలకు తగిన న్యాయం చేయలేదని భావించి గురజాడ శ్రీరామమూర్తి, ఓగిరాల జగన్నాథకవి గారలు ఆంధ్రపద పారిజాతాన్ని వెలయించి భాషకు కొత్త సొంపును సమకూర్చారు. దాదాపు యిదే ఛాయలలో కోట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారు లక్ష్మీనారాయణీయాన్ని, ముసునూరి వెంకటశాస్త్రిగారు యిటీవల ఆంధ్రనామ సర్వస్వాన్ని ప్రచురించారు. అచ్చ తెలుగు భాషలో అనిర్వచనీయమైన కృషి చేసి, అచ్చ తెలుగులోనే ఉపన్యాసాలను

సైతం చేసిన మారేపల్లి రామచంద్రశాస్త్రి గారి తెలుగు నుడి కడలి అనే బృహన్ని ఘంటువు అసంపూర్తిగానే నిలచి[65]పోయింది.

నిఘంటు నిర్మాణంలో రెండవ దశలో బృహన్నిఘంటువులపై దృష్టి కేంద్రీకరింపబడింది. పిఠాపురం జమిందారు రావు వెంకటకుమార మహీపతి సూర్యారాయ బహద్దూరు గారి ప్రోత్సాహంతో కాకినాడలో ఆంధ్ర సాహిత్య పరిషత్ పరంగా 1930లోనే సూర్యరాయాంధ్ర నిఘంటువు తయారు చేయడానికి బీజావాపన జరిగింది. దీనికి జయంతి రామయ్య పంతులుగారు సారధ్యం వహించారు. (ఆ) తాము తయారు చేయ సంకల్పించిన నిఘంటువులో యీ క్రింది విషయాలుండాలని సంకల్పించారు.

1. ఆంధ్ర భాషలో వ్యవహారంలో నున్న శబ్దాలు అన్నీ,
2. ఆయా శబ్దాల తత్సమ తద్భవ దేశ్యాన్యదేశ గ్రామ్యాలలో నేవియోయావివరణ,
3. శబ్దార్థాలు,
4. శబ్దార్థాలకు పూర్వకవి ప్రయోగాలు,
5. దేశ్య శబ్దాలను అన్య ద్రావిడ భాషలలో సజాతీయ పదాలు,
6. అవయవ వ్యుత్పత్తి ధాతునిరూపణం, మొదలైన యితర అంశాలు.

ఈ సంకల్పంలో సూర్యరాయాంధ్ర నిఘంటువులు సిద్ధం చేయబడి 1936-1958 మధ్య కాలంలో ఏడు సంపుటాలుగా ముచ్చటగా అచ్చయింది. మరో సంపుటం అచ్చు కావలసి ఉంది. ఇది పూర్తయి, దీనిలోని లోపాలు సరిదిద్దబడిన నాడు యిది ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు నిఘంటువుతో సరిసమానంగా సరితూగగలదు.

దాదాపు యిదే సమయంలో ఒక్కచేతి మీదుగా కోప్రశ్యామల కామశాస్త్రి గారు విశాల ప్రాతిపదికపై, ముఖ్యంగా పర్యాయ పదాల సేకరణపై దృష్టి కేంద్రీకరించి 1934-40 మధ్య నాలుగు సంపుటాలలో ఆంధ్ర వాచస్పత్యాన్ని[54] ప్రచురించారు.

పిదప కొన్ని చేర్పులు మార్పులతో 1953లో పునర్ముద్రితమైనది. పిదప వావిళ్లవారు ప్రాచీన కావ్యాల ప్రచురణలో తమకుగల అనుభవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పండితులు శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, బులుసు వెంకటేశ్వర్లు, వేదము లక్ష్మీనారాయణ శాస్త్రి గార్ల సహకారంతో 1949-69 మధ్య కాలంలో 4 సంపుటాలలో వావిళ్ల నిఘంటువు[75]ను పూర్తి చేసింది. ఇందు పర్యాయ పదాలు, నానార్థాలు, ప్రయోగ వివరణ అన్నీ కలవు.

ఇంతకు పూర్వం వెలువడిన నిఘంటువులను భిన్నమైన రీతిలో ప్రసిద్ధ విద్వాంసులు చెలమచెర్ల రంగాచార్యులుగారు 3 సంపుటాలలో 1967-70 సంవత్సరాల మధ్య కాలంలో వెంకట్రామా అండ్ కో వారి పరంగా వెలుగులోకి తెచ్చారు. సాధారణంగా పెద్ద నిఘంటువులలో సహజంగా ఉండే పూర్వ కవి ప్రయోగాలు యిందు లేవు. ఐనప్పటికీ ఈ నిఘంటువులో యీ దిగువ విశేషాలున్నాయి.

1. పదాల వ్యుత్పత్తులను, రూప ప్రక్రియలను విపులీకరణలు,
2. శబ్దాల రూపభేదాలు, పర్యాయ పదాలు,
3. వివరణ సాపేక్షాలగు సమాసాల విపులీకరణ,
4. పురాణ గాథల సంగ్రహణ వివరణ,
5. న్యాయాలు, సామెతలు, పద బంధాలకు వివరణలు,
6. సంస్కృతాంధ్ర కృత్తద్ధిత[55] ప్రత్యయాల ఇత్సంజ్ఞల పట్టికలు, మొదలైన వివరాలన్నీ ఆంధ్ర శబ్దరత్నాకరంలో రాసులు పోసి ఉన్నాయి.

ముఖ్యంగా పండితుల ఉపయోగార్థం మహాకాళి సుబ్బారాయుడు గారు 1873లోనే శబ్దార్థ చంద్రిక[82]ను తొలిసారిగా ప్రచురించారు. దీనిని వేదము లక్ష్మినారాయణగారు పరిష్కరించి 1905లో వావిళ్ల పరంగా ప్రచురించారు. ఆ తర్వాత ఎన్నో ముద్రణలను పొందింది. ప్రచారంలోకి వచ్చింది. దాదాపు యిదే

స్థాయిలో ముసునూరి వెంకటశాస్త్రిగారు శబ్దార్థ దీపిక[85]ను, వారణాసి వెంకటేశ్వర్లు, ఉత్పల వెంకట రంగాచార్యులుగారు శబ్దార్థ రత్నాకరాన్ని[83] ప్రచురించారు. శబ్దార్థ దీపికలో ఆయుర్వేద వైద్యానికి చెందిన పదాలు కూడ చేర్చబడ్డాయి. ఈ నిఘంటువులన్నీ భాషా సౌష్టవానికి ఎంతగానో ఉపకరించాయి. వీటికి తోడుగా భాషాభిరుచి గల విద్యార్థుల కోసం ఆచార్య జి. యన్.రెడ్డిగారు పరిష్కరించిన తెలుగు నిఘంటువు[64], పూతలపట్టు శ్రీరాములురెడ్డి, తాల్బూరు ఆర్ముగం పిళ్లె తయారుచేసిన రామచంద్ర విద్యార్థికోశము[72], దుగ్గిరాల వెంకటపూర్ణ భుజంగశర్మగారి లఘుకోశము[73], ముసునూరి వెంకటశాస్త్రిగారి విద్యార్థి కల్పతరువు అనే ఆంధ్రభాషా విషయ సర్వస్వం[76] మొదలైన అనేక నిఘంటువులు ప్రచారంలోకి వచ్చాయి.

తెలుగులో నానార్థాలు తెలియజేసే నిఘంటువులు అనేకం ఉన్నప్పటికీ తాళ్లపాక తిరు వెంగళనాథుడు ఆంధ్ర నానార్థ శబ్ద నిఘంటువు[51]ను ప్రత్యేకంగా రూపొందించారు. హస్నాబాద నాగలింగ శివయోగి పరిష్కరణతో యిది ప్రచురితమైనది. అంతేగాక కోట సుబ్రహ్మణ్యశాస్త్రి గారి తొలి దశలో ఏర్పడిన శాసన పదాలకు ప్రత్యేక అర్థాలు ఉంటాయి. అర్థ వివరణ, ప్రయోగాలతో సహ కుందూరి ఈశ్వర దత్తుగారు శాసన శబ్దకోశం[86] లోనూ, బూదరాజు రాధాకృష్ణగారు ప్రాచీనాంధ్ర శాసనాల[205]లో వివరించారు. ఇంతవరకు వివరించిన నిఘంటువులలో అత్యధిక భాగం గ్రంథస్థమైన పదజాలానికి సంబంధించిన నిఘంటువుల. నాటి నుంచీ నేటి వరకు ప్రజా జీవనంలో కలిసిపోయిన జీవభాషా నిఘంటువుల విషయం గూడ మనం తెలుసుకోవాలి.

## మాండలిక పద కోశాలు

ప్రతి భాషలోనూ గ్రంథస్థమైన భాషకు, వాడుక భాషకు కొద్దో గొప్పో తేడా ఉండడం సహజం. అది భాషా లక్షణం. పదాలు వ్యవహారంలోకి చొచ్చుకొని వచ్చినంత వేగంగా గ్రంథాలలోకి చోటు సంపాదించలేవు. తెలుగు భాషకు సంబంధించినంతవరకు యీ తేడా చాల ఎక్కువగా ఉంది. దీన్ని సన్నిహితం చేయడానికి ప్రయత్నాలు సరిగా జరగలేదు.

వాస్తవానికి వ్యవహార రీత్యా సంక్షిప్తమైన యీ మాండలిక పదజాలం భాషమతల్లికి నిసర్గమైన ఆభరణాలు. దీనివల్ల భాషా విస్తృతి తెలుస్తుంది. దేశీయ వృత్తుల చరిత్ర, సంస్కృతి నవీన దృక్పథంలో పునర్నిర్మించడానికి, సంఘానికి సాహిత్యానికి ఉన్న సాయిత్యం తెలుసుకోడానికి యీ పదజాలం ఉపకరిస్తుంది. కనుక యీ పదజాలాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతో కనిపిస్తుంది.

మన తెలుగు కావ్యాలు మాండలికాలకు దూరంగానే ఉన్నవని చెప్పాలి. అయ్యలరాజు రామభద్రుడు హంస వింశతి([10]ఆ)లో మాండలిక పదావళిని విశేషంగా సంతరించారు. ఈ కావ్యమొక పదకోశం వంటిదని భాషావేత్తలు చెబుతారు. ఆ తర్వాత 18, 19 శతాబ్దాలలో వెలువడిన కావ్యాలలో యీ పదాలు కొద్దిగా తొంగి చూచాయి. 1818లో తొలిసారిగా విలియంబ్రౌన్ ప్రకటించిన తెలుగు, ఇంగ్లీష నిఘంటువు[109]లో కొన్ని మాండలికాలకు తొలిసారిగా నిఘంటువులో ప్రవేశం లభించింది. పందొమ్మిదో శతాబ్దం నాటి మెకంజీ కైఫీయతులలో, ఛార్లెస్ ఫిలిప్‌బ్రౌన్ లేఖా సంపుటాల్లో మాండలిక పదాలు వేల సంఖ్యలో ఉన్నాయి.

మాండలిక పదాల సేకరణ కార్యక్రమాన్ని జి.ఎ.గ్రియర్సన్ తన "బీహార్ పెజంట్ లైఫ్" (1885) అనే గ్రంథంలో బీహార్ రాష్ట్రంలోని గ్రామసీమలో పల్లీయులు వాడే పదాల పట్టికను సమకూర్చారు[10]. తెలుగు గ్రామీణ ప్రాంతాలలో వివిధ వృత్తులలో వాడే పదాలను సమగ్రమైన మాండలిక పదకోశం[10] తయారు చేయాల్సిన అవసరాన్ని గూర్చి తూమాటి దోణప్పగారు నొక్కి చెప్పారు. ఇప్పటికే దేశ్య పదాలపై చిన్న చూపు చూపబడినదని భాగవతుల రామారావు గారు సోదాహరణ పూర్వకంగా వివరించారు[10]. ఈ దేశ్య పదాలను ప్రాంతీయ దేశ్య నిఘంటువు[10] అవశ్యకతను గురించి కొంత పరిశ్రమ చేశారు.

ఈ ప్రయత్నాలన్నిటికీ దీప్తినిచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ డాక్టరు భద్రిరాజు కృష్ణమూర్తి గారి పర్యవేక్షణలో డాక్టరు జి.యన్.రెడ్డి, డాక్టరు తూమాట దోణప్ప, డాక్టరు బూదరాజు రాధాకృష్ణ ప్రభృతుల సంపాదకత్వంలో

బృహత్తరమైన రీతిలో, శాస్త్రీయమైన పద్ధతిలో మాండలిక పదకోశాలు వృత్తుల వారీగా చేయడానికి నిర్ణయం జరిగింది. దీనికి అనుగుణంగా యిప్పటికీ వ్యవసాయ పదాలు[88]. చేనేత[89], వాస్తు పదజాలం[91] పై మాండలిక నిఘంటు ప్రచురణ జరిగింది. కుమ్మరం, కమ్మరం, కంసాలి మత్స్య పరిశ్రమ మొదలైన పదాలకు కోశాలు సిద్ధంగా ఉన్నాయి. వీటికి తోడుగా ఆంధ్ర ఆంధ్రేతర ప్రాంతాలలో వాడుకలో ఉన్న కొన్ని పదాలకు అర్థ వివరణ, ప్రాంత వివరణతో సహా మాండలిక పదకోశం[92]లో మరువూరు కోదండ రామిరెడ్డిగారు సమకూర్చారు. ఆంధ్రేతర రాష్ట్రాలలో వాడుకలో ఉన్న తెలుగు మాండలికాలపై జార్జి గ్రియర్సన్ విస్తృతమైన కృషి చేశారు. అంతకు మినుమిక్కిలి కృషి యిప్పటికీ తెలుగుదేశంలోని మాండలికాలపై జరగవలసి ఉంది.

## పదప్రయోగ కోశాలు

ఒక గ్రంథంలో లేదా ఒక గ్రంథకర్త రచనలలోని ముఖ్యమైన పదాలను అకారాది క్రమంలో, ఆరోపాలతో సహా ఏర్పరచిన పట్టికను పద ప్రయోగ కోశం (కంకార్డెన్స్) అంటారు. Concordence- an alphabetical arrangement of Principle words, contained in a book with citation of the passages in which they occur. ఈ ప్రయోగ కోశాలు ప్రాంతీయ భాషల్లో, తెలుగులో ప్రవేశిస్తున్న అధునాతనమైన, ప్రయోజనకరమైన ప్రక్రియ, శాస్త్రీయ విధానంలో ఉద్దిష్టమైన మహా నిఘంటువును రూపొందించడానికి ఉపయోగించే పద ప్రయోగ రాశి, దీని వల్ల భాషా స్వరూపాన్ని సుస్పష్టంగా నిర్ధారణ చేయవచ్చు. శబ్దాల మార్పు, అర్థాల పరిమితిని, ప్రయోగ వైచిత్రిని, ప్రయోగ సాంద్రత (వర్డ్ ఫ్రీక్వెన్సీ)ను గమనింపవచ్చును. కొన్ని పదాల అర్థ నిర్ణయానికైతేనేమి, అర్థవివరణకైతేనేమి, సాధ పాఠసాధనకైతేనేమి క్రమబద్ధంగా తయారుచేసిన పద ప్రయోగ కోశాలే శరణ్యం.

చాల కాలంగా ఇంగ్లీషు భాషలో పదప్రయోగకోశాలు తయారుచేసే సంప్రదాయం ఉంది. బైబుల్‌లోని పాత, క్రొత్త నిబంధనలకు క్రూకెన్ తయారు చేసిన పద ప్రయోగ కోశం, షేక్స్పియర్ రచనలకు (పద్యాలతో సహా) బార్ట్‌లెట్

తయారుచేసినది, ఆ తర్వాత స్పెన్సర్, వర్డ్స్‌వర్త్ మొదలైన పలువురు ప్రసిద్ధుల రచనలను తయారుచేయబడిన పద ప్రయోగ కోశాలు ఆంగ్ల నిఘంటు నిర్మాణంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చాయి. దేశ దేశాల్లో, పలు భాషల్లో నిఘంటు నిర్మాణానికి మార్గదర్శకత్వం అయ్యాయి.

భారతదేశానికి సంబంధించినంతవరకు అమెరికా దేశానికి చెందిన మారిస్ బ్లూమ్ ఫీల్డ్ వేదాలలో మంత్రాలకు బృహత్తరమైన రీతిలో పద ప్రయోగ కోశం తయారుచేయబడి 1906లో హార్వర్డ్ విశ్వవిద్యాలయ పరంగా ప్రచురింపబడింది. అంతకుముందే అంటే 1891లో, 56 ఉపనిషత్తులను, భగవద్గీతకు తయారుచేసిన పద ప్రయోగ కోశం ప్రత్యేకంగా పేర్కొనదగినది. దాదాపు మరికొన్ని కోశాలు సిద్ధం చేయబడి భాషా శాస్త్రంలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప జేస్తున్నాయి.

తెలుగు భాషకు యీ కోశాల ప్రక్రియ పూర్తిగా క్రొత్తది కాదనే చెప్పాలి. సి.పి.బ్రౌన్ గారిని యీ పదప్రయోగ కోశాలు తెలుగులో తయారు చేయించిన మూలపురుషునిగా గుర్తింపవచ్చు. తన నిఘంటు నిర్మాణానికి బ్రౌన్ వేల సంఖ్యలో వ్యవహారిక పదాలు సేకరించడమేగాక, పండితుల సహాయంతో మనుచరిత్ర, ఆముక్తమాల్యద, దశావతార చరిత్ర, తారాశశాంక విజయం మొదలైన కావ్యాలకు ప్రయోగకోశాలు సిద్ధం చేయించారు. ఆ తర్వాత యీ ప్రక్రియను దాదాపు ఆరేడు దశాబ్దాలపాటు ఎవరూ స్వీకరింపలేదు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఏర్పడ్డాక యీ కోశాల నిర్మాణంలో నవశకం ఏర్పడింది. తెలుగు భాషకు చారిత్రక సూత్రాలపై ఒక ప్రమాణ నిఘంటువును నిర్మించడానికి ప్రాతిపదికగా తెలుగు ప్రాచీన కావ్యాలను యీ కోశాలను సిద్ధం చేయించాలని అకాడమీ తలపెట్టి చాలవరకు కృతకృత్యురాలైనది. అకాడమీ పథకం ప్రకారం అబ్బూరి రామకృష్ణరావుగారు ఎంతో కాలం నుంచి కలలు కంటున్న నన్నయ పద ప్రయోగ కోశం([99]) తయారు చేయబడింది. చాల కాలం క్రితమే రూపొందించిన మారేపల్లి రామచంద్ర శాస్త్రి గారి నన్నయ నుడులు (చెయిది

పొడలు)[98](18) ఇటీవలే అచ్చు ముచ్చటలు సంతరించుకున్నది. అకాడమీ పరంగా దివాకర్ల వెంకటావధాని, అబ్బూరి రామకృష్ణరావుగారు నన్నెచోడ పద ప్రయోగ సూచికను[100], అబ్బూరి రామకృష్ణరావు, భద్రిరాజు కృష్ణమూర్తి, దివాకర్ల వెంకటావధాని గారలు తిక్కన పద ప్రయోగ కోశాన్ని[97], ఖండవల్లి లక్ష్మీరంజనం గారు శ్రీనాథ పద ప్రయోగకోశాన్ని[101], రామలక్ష్మీ ఆరుద్రగారు, తాళ్లపాకవారి పలుకుబళ్లను ఎంతో ప్రయాసతో, శ్రద్ధాసక్తులతో సమకూర్చారు. ఈ ప్రయత్నాలకు తోడుగా అన్నే కేశవార్యశాస్త్రిగారు యజుర్వేదములోని మంత్రాలను క్రమాణిక, పదాను క్రమణిక, మంత్రార్థ విషయ నిర్దేశిక, దేవతానుక్రమణిక, ఋషుల అనుక్రమణికను సిద్ధం చేశారు. ఇంకా తెలుగులో అనేక ప్రధాన కావ్యాలకు యీ పద కోశాలు సిద్ధం కావలసి ఉంది. వీటిని ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఈ రోజులలో ముద్రించడం అంతగా అభిలషించదగిన విషయం గాదు. పరిశోధన ప్రధానంగా జరుగుతున్న ఒకటి రెండు ప్రాంతాలలో వీటి వ్రాత ప్రతులు భద్రపరిస్తే చాలు. వీటిని సిద్ధం చేయించడం మాత్రం అవసరం. అప్పుడే తెలుగు భాషకు బృహన్నిఘంటు నిర్మాణం సాధ్యమవుతుంది.

ఆధునిక భాషా శాస్త్రంలో అపారమైన పరిశ్రమ చేసిన భద్రిరాజు కృష్ణమూర్తి గారు చెప్పినట్లు “పదప్రయోగ కోశాలు మౌలిక గ్రంథాలు, వాటిని ఉపయోగించేవారు తక్కువైనా వాటి ప్రయోజనం ఎన్ని శతాబ్దాలకు గూడ తరగని నిధి”. ఈ విషయం అందరూ గమనించాలి.

## నిఘంటు ప్రత్యేకతలు

తెలుగు భాషకు సంబంధించిన నిఘంటువుల రచనా విధానం తెలుగు దేశంలో ప్రారంభమై యిప్పటికి నూట పాతిక సంవత్సరాలు కావచ్చింది. ఈ కాలంలో నూరుకు పైగా తెలుగు నిఘంటువులు ఆవిర్భవించాయి. వీటిలో ఒకో నిఘంటువు ఒకో ప్రత్యేక దృష్టితో తయారుచేయబడింది. ఒకో ప్రత్యేక అవసరాన్ని ఆదుకోడానికి ఉద్దేశింపబడింది. ఆ ప్రత్యేకతలను యిచట వివరించడం అప్రస్తుతం కాదనుకుంటాను

(ఈ దిగువ వివరింపబడిన అంకెలు అనుబంధంలో సూచింపబడిన నిఘంటువులను తెలుపుతాయి).

1. అచ్చు తెలుగు 26, 29, 30, 52, 53, 37
2. అన్యరూపాలు 69.
3. అలఘు రేఫలు 46, 57
4. క్రియా స్వరూపాలు(ధాతువులు) 47, 50
5. ఖండ, సఖండ బిందువులు 70
6. జాతీయాలు 72, 73, 76
7. తద్ధిత, కృదంతాల పట్టికలు 56, 57
8. తత్సమాది భేదాలు 55
9. ద్రావిడ పదాలు 33.
10. నానార్థాలు 34,37, 51,54, 57, 87.
11. న్యాయాలు 76
12. వ్యవహార పదాలు 48, 52
13. వ్యాకరణ పదాలు 55
14. వ్యతిరేక పదాలు 133
15. రూపాంతరాలు 69, 76
16. శాసన పదాలు 86, 111
17. సమానార్థకాలు 133

ఈ ప్రత్యేకతలతో బాటు ప్రతి నిఘంటువులలో కొన్ని విశేషాలుంటాయి. అది కవి, పండితులకు అనుభవైక వేద్యం.

ఈ నిఘంటువులన్నీ ఏ ఒక్క గ్రంథాలయంలోనూ, ఏ వ్యక్తి వద్ద ప్రచురణకర్త వద్ద పూర్తిగా లేవు. పలు ప్రాంతాలలో ఉన్నవి. కొన్ని అలభ్యం. ఇప్పటికి లభ్యంగా ఉన్న వాటిని ఫోటోస్టాట్ కాపీలు, లేదా మైక్రోఫిల్ము తీసి భద్రపరిస్తే భాషకు మహోపకారం చేసినట్లవుతుంది. తరగని నిధిని పరిరక్షించినట్లవుతుంది. ఇది కనీస కర్తవ్యం.

# ద్విభాషా నిఘంటువులు

## తెలుగు-ఫ్రెంచి-తెలుగు

క్రీస్తుకు పూర్వం 326లో అలెగ్జాండర్(సికిందర్)తో ప్రారంభమై అప్పటి నుంచీ మన దేశంపై విదేశీయుల దండయాత్రలు జరుగుతూనే ఉన్నాయి. చాల మంది యీ దండయాత్రలలో మన దేశంలోని సిరిసంపదలను కొల్లగొట్టుకుపోయారు. కాని 18వ శతాబ్దంలో వచ్చిన పోర్చుగీసువారు, ఇంగ్లీషువారు సంస్కృతీ సంపదకు నిలయమైన మన దేశంలో తిష్టవేసి వారి ప్రభావాన్ని మనపై రుద్దడానికి ప్రయత్నించారు. 1741లో ఫ్రాన్సు ప్రభుత్వం భారతదేశంలో డూప్లేను గవర్నర్‌గా నియమించాక ఫ్రెంచివారు మన దేశంలో విరివిగా ప్రవేశించి భారతీయ భాషల అధ్యయనాన్ని ప్రారంభించారు. వారి అవసరాల కోసం అస్తవ్యస్తమైన రీతిలో తెలుగు ఫ్రెంచి; ఫ్రెంచి. తెలుగు రెండు నిఘంటువులను తయారుచేశారు. ఇందు మొదటిదాన్లో 12,500 పదాలు, రెండో దాన్లో 14,800 పదాలు ఉన్నాయట[10]ఉ. ఈ నిఘంటువులను గురించి సి.పి.బ్రౌన్ యిలా వ్రాశారు.

"This dictionnaire Telogou et Francois... ... was written in or about the year 1794 ... ... I bolught this volume in London for 25 shillings. It is worthless... ... had it any value, it is completely superseded by Mr Campbell's Telugu & English Dictionary: in which work it was made use of. The spelling in wretched..."

ఈ నిఘంటువుల వ్రాత ప్రతులు నేడు భారతదేశంలో లభ్యం కావడం లేదు. బహుశా లండన్‌లోని యిండియా ఆఫీస్ గ్రంథాలయంలో ఉండవచ్చు10ఊ. ఇచ్చట బ్రౌన్ వ్రాతప్రతుల సంచయం భద్రపరచబడింది.

## తెలుగు-ఇంగ్లీషు-తెలుగు

బుడతకీచు వారిని క్రమంగా తరిమివేసి యింగ్లీషువారు 18వ శతాబ్ద

అంతానికి మన దేశంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. 1773లో భారతదేశంలో బ్రిటీషు గవర్నర్ జనరల్ పరిపాలన ఆరంభమయ్యింది. ఇచట పాలనా వ్యవహారాలు నిర్వహించేందుకు ఆంగ్లేయులు భారతదేశానికి వేల సంఖ్యలో వచ్చారు. మనలో ఒకరుగా మెలిగేందుకుగాను వారు భారతీయ భాషలను నేర్చుకోడానికి నిర్ణయించారు. వారి కోసం 1812లో మద్రాసులో ఫోర్ట్‌సెయింట్ జార్జి కాలేజీ స్థాపించబడింది. అలెగ్జాండర్ డంకన్ క్యాంబెల్ యీ కాలేజి బోర్డు సభ్యుడుగా ఉంటూ 1813లో తెలుగు వ్యాకరణం తయారు చేశాడు. దీనికి యఫ్.డబ్ల్యు.ఇల్లిస్‌తో బాటు ఉదయగిరి వెంకట్రామయ్య వేదం పట్టాభిరామ శాస్త్రిగారలు సాయం చేశారు. శాస్త్రిగారు ధాతుమాలను తయారుచేశారు. ఈ కళాశాల మెకంజీ వ్రాత ప్రతులను సేకరించ డానికి ప్రోత్సహించింది. కాలేజీ బోర్డు క్యాంబెల్‌ను ఒక నిఘంటువును తయారు చేయుమని ఆదేశించింది. ఆ ఆదేశం మేరకు క్యాంబెల్ తెలుగు యింగ్లీషు నిఘం టువును104 తయారు చేశాడు. ఇది 1821లో తొలిసారిగా ముద్రితమైనది. 1848లో పునర్ముద్రించబడింది. వాడుకలో గల తెలుగు పదాలు గూడ యిందు ప్రవేశించాయి. దీని నిర్మాణానికి ఆంధ్ర దీపిక కర్త మామిడి వెంకటాచార్యులు సాయం చేశాడని తెలుస్తుంది.

ఇంతకుముందే, అంటే 1818లో ఉత్తర సర్కారులలో సివిల్ సర్వీసు ఉద్యోగిగా పని చేసిన విలియం బ్రౌన్ "ఎ వొకాబులరీ ఆఫ్ జెంటూ అండ్ ఇంగ్లీషు[109] అనే నిఘంటువును తయారు చేశాడు. పోర్చుగీసువారు తెలుగు భాషను జెంటూ లాంగ్వేజ్ అనేవారు. సి.పి.బ్రౌన్ ఆ పదాన్ని నిరసించి 1854 నించీ "తెలుగు" పదాన్ని వాడుకలోకి తెచ్చారు[9]. ఈ నిఘంటువులో తెలుగువారు ఇంట బయటా వాడుక చేసే పదాలేగాక కోర్టులలో, కచేరీలలో వాడుకచేసే కుంఫణి, వారంటు, రిజిస్ట్రారు, ఫీజు సమ్మన్లు, కంప్లెయింటు, మొదలైన ఆంగ్ల పదాలు, మహస్సులు. మారీపత్తు, ఇజాణ, యిజాఫా, ఫారీఖత్తు మొదలైన ఫార్సీ, తుర్కీ భాషా పదాలు చేర్చబడ్డాయి. వాడుకలోని 'ఋ'కారం యిందు తొలగింపబడింది. ఈ నిఘంటువు ముఖపత్రం యీ ప్రక్కన చూపబడుతున్నది.

తెలుగు నిఘంటు వికాసం

గత శతాబ్ద మధ్య భాగంలో పలువురు బ్రిటీషు ఉద్యోగులు తెలుగు భాషపై మక్కువను చూపారు. ఈస్టిండియా కంపెనీలో అనువాదకుడుగా ఉంటున్న మోరిస్ 1835లో తెలుగు ఇంగ్లీషు నిఘంటువును అనుభవరీత్యా ప్రకటించాడు. 1817లో కంపెనీ ఉద్యోగిగా ప్రవేశించి సి.పి. బ్రౌన్ తెలుగు భాషపై విశేషమైన శ్రద్ధాసక్తులు కనబరిచాడు. 19 సంవత్సరాల వయస్సులోనే 'హిబ్రూ, అరబిక్, పర్షియన్, గ్రీసు, లాటిన్ భాషలు నేర్చిన ప్రతిభాశాలి. విశాల పరిధిలో బ్రౌన్ తెలుగు, ఇంగ్లీషు నిఘంటువును [112] తయారుచేసి 1844లో ముద్రణను ప్రారంభించి 1852లో పూర్తి చేశాడు. ఆ తర్వాత దీనిలో ఎన్నో కొత్త పదాలు, కొత్త అర్థాలు చేర్చి దాదాపు రెండింతలు చేశాడు. దీని గురించి బ్రౌన్ తన స్వీయచరిత్రలో 1866లో యిలా వ్రాసుకున్నాడు.

"I daily made additions to the Dictionaries, and the Grammer, which are now more than doubled. Those I set down in the last fifteen years may be more valuable; they are certainly more numerous. This part of the work will therefore be acceptable to learned readers. IU also made many additions and corrections in the learned Wilson's Glossary of Judicial and Revenue Terms".

సంస్కరింపబడిన ప్రతి నేటికీ లండన్‌లోని ఇండియా ఆఫీస్ గ్రంథాలయంలో ఉన్నట్లు 1937లో ప్రచురింపబడిన జి.ఆర్.కాయే వ్రాతప్రతుల సూచీ10ఊ ని బట్టి తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు మాత్రం 1852లోని ప్రతిని యథాతథంగా పునర్ముద్రించారు. తెలుగు భాషాభిమానంతో ఒక విదేశీయుడు నిర్మించిన యీ బృహత్తర నిఘంటువు యీ దిగువ ప్రత్యేకతలు కలిగి ఉంది.

1. ఇందు గ్రంథస్థమైన పదాలతో బాటు వాడుకలో గల పదాలు గూడ చేర్చబడ్డాయి.

2. అవసరమైన చోట పూర్వకవి ప్రయోగాలు ఆరోపాలతో సహా చూపబడినవి.

3 పదాలకర్థాలు గ్రంథాల నుండేగాక వాడుక నుంచి గూడ స్వీకరింపబడినవి.

4. ఇందు సామెతలు, జాతీయాలు గూడ చేర్చబడినవి.

5. ఆంగ్ల సమానార్థాలు వీలైనన్ని ఎక్కువగా యివ్వబడినవి.

అపారమైన ప్రయోజనాలుగల యీ నిఘంటువు బ్రౌన్ సంస్కరించిన ప్రతికి తగిన సవరణలతో పునర్ముద్రించవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ పనిని గూడ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేపట్టితే తెలుగు ప్రజ ఎంతో ఆనందిస్తుంది.

బ్రౌన్ యిచ్చిన స్ఫూర్తితో రెవరెండ్ పీటర్ పెర్సివల్ 1862లో తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు[108]ను తయారు చేశాడు. రాజమండ్రిలో 1839లో జేమ్సు థామస్ అనే విదేశీ న్యాయమూర్తి స్థాపించిన పౌర గ్రంథాలయం[10] ప్రభావం చేత కావచ్చు. 1879లో పెద్దాడ చిట్టి రామయ్య తెలుగు యింగ్లీషు దీపిక[105]ను, హార్లర్స్ 1900లో తెలుగు యింగ్లీషు నిఘంటువు[110]ను తయారు చేసి ముద్రించాడు. హార్లర్స్ నిఘంటువులో బైబిల్ పదాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సంవత్సరంలోనే నాటి నుంచీ నేటి వరకు విశేష ప్రచారంలో నున్న పాలూరి శంకర నారాయణగారి తెలుగు యింగ్లీషు నిఘంటువు[106] వెలువడింది. 1927 నుంచీ దీన్ని వావిళ్ళవారు ప్రచురిస్తున్నారు. 1953లో దీన్ని ఎస్.నారాయణ అయ్యంగారు పరిష్కరించారు. దీనిలో ఎన్ని లోపాలున్నా దీనికి గల వాడుక అపారం. పిదప ఆర్డెను పి.గెలెటీ తెలుగు పదాలను సైతం రోమన్ లిపిలో మార్చిన తెలుగు నిఘంటువు[103]ను ఆక్సుఫర్డు యూనివర్సిటీ ప్రెస్ 1935లో ప్రచురించింది. ఈ నిఘంటువు విదేశీ ఉద్యోగులకు బాగా ఉపయోగపడింది. ఆ తర్వాత చెప్పుకోదగిన తెలుగు-యింగ్లీషు నిఘంటువులు వెలువడలేదు. అయితే ప్రాచీనాంధ్ర శాసనాలలో ఉపయోగింపబడిన పదాలను మాత్రం బూదరాజు రాధాకృష్ణగారు ప్రాచీనాంధ్ర శాసనాలు[111] అనే గ్రంథంలో ఉచిత రీతిన ఆంగ్ల సమానార్థకాలు యిచ్చారు.

ఇంగ్లీషు తెలుగు నిఘంటువులు ఇంగ్లీషు చదువుకొనే తెలుగువారి కోసం ఏర్పడ్డాయి. అందుచేత వీటి ప్రచురణలో కొంత ఆలస్యం జరిగింది. ఈ పనికి గూడ కంపెనీ ఉద్యోగులే ముందుబాట చూపించారు. జాన్ కార్నిక్ మారిస్

తయారుచేసిన ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు[121] మొదటి భాగం 1835లో అచ్చు యింది. రెండో భాగం 1839లో అచ్చయింది. ఈ పెద్ద నిఘంటువు తెలుగు భాషతో పరిచయం ఏర్పాటు చేసుకుంటున్న విదేశీయులకు గూడ బాగా ఉపకరించింది. ఆ తర్వాత 1853లో తనదైన ఒక మార్గంలో ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ బ్రౌణ్య ఇంగ్లీషు నిఘంటువు[130]ను వెలువరించారు. ఇందు ఆంగ్ల పదాలకు ఉచ్చారణ, పదబంధాలు కూడ చేర్చబడ్డాయి. యం.వెంకటరత్నం గారి పరిష్కరణ, విపులీకరణలతో 1895లో దీనికి రెండవ ముద్రణ వెలువడింది. దీనిని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1974లో పునర్ముద్రించారు. రెవరెండ్ పీటర్ పెర్సివల్ 1866లో ఆంగ్లో తెలుగు డిక్షనరీ[116]ని వెలువరించారు. సంస్కృతాంధ్రాంగ్ల భాషల్లో ఉద్దండ పండితుడు పాలూరి శంకర నారాయణగారు యస్.రామానుజుం చెట్టిగారి ప్రోత్సాహంతో ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు[119]ను సిద్ధం చేశారు. 1897లో తొలిసారిగా అచ్చయింది. ఆ తర్వాత వావిళ్లవారు ప్రచురించారు. ఈ నిఘంటువు బహుళ ప్రచారాన్ని అందుకుంది. అనుబంధంలో వైద్య, శరీర శాస్త్ర, సామాన్య శాస్త్రాలకు సంబంధించిన పదాలు, గ్రీకు, లాటిన్ భాషల్లో నుంచి యింగ్లీషులోకి వచ్చిన పదాలు చేర్చబడ్డాయి. 1936 నుంచి యీ నిఘంటువును మీడియమ్ సైజులోనూ, జమ్ సైజులోనూ వెంకట్రామా అండ్ కో వారు ప్రచురిస్తున్నారు. సాహిత్య రత్నాకరుడైన నందిరాజు చలపతిరావు గారు 1900లో ఇంగ్లీషు తెలుగు నిఘంటువు[122]ను ప్రచురించారు.

ఈ పెద్దలు చూపిన మార్గంలో యన్.వి.రాఘవాచార్యులు[117], డి.త్రివిక్రమ రావు[123], డాక్టరు చల్లా రాధాకృష్ణ శర్మ[124], జి.లక్ష్మీనరసింహశర్మ[125], మల్లంపల్లి సోమశేఖర శర్మ[128], మోచర్ల జానకిరామశర్మ, పింగళి లక్ష్మీకాంతం[123] ప్రభృతులు తయారు చేసిన ఇంగ్లీషు, తెలుగు నిఘంటువులు యిటీవలి కాలంలో ప్రచురింపబడ్డాయి. 1924లో మాక్మిలన్‌వారు ప్రచురించిన ఇంగ్లీషు, తెలుగు నిఘంటువులో [118] ఒక ప్రత్యేక ఉంది. ఇందు ఆంగ్ల పదాలను సర్కారు, రాయలసీమ ప్రాంతాలలో వాడుకలో ఉండే తెలుగు అర్థాలు ఆయా ప్రాంతాలలోని పండితుల

సాయంతో చేర్చబడ్డాయి. దీన్నొక ఆంగ్ల ఉద్యోగి సిద్ధం చేశాడు. తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడుతున్న తరుణంలో అధికారిక ఆంగ్ల పదాలను తెలుగు సమానార్థకాలను[115] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటించి ఆ పనిని సులువు చేయడానికి దోహదం చేసింది. ఇటీవల ప్రచురించిన ఇంగ్లీషు, తెలుగు నిఘంటువులలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తరపున ప్రకటింపబడిన, బోయి భీమన్న, డాక్టరు పి.ఎస్.ఆర్.అప్పారావు, డాక్టరు అడపా రామకృష్ణరావు గారలు సిద్ధం చేసిన సమానార్థ వ్యతిరేకార్థ పద నిఘంటువు[133] ప్రత్యేకంగా ప్రశంసింపదగినది. ఇందు సుమారు 750 ప్రధాన ఆరోపాలకు(ఎన్ట్రీస్) సమానార్థాలు వ్యతిరేకార్థాలు యివ్వబడ్డాయి.

ఇప్పటికి అముద్రితంగా ఉన్నవాటిలో పి.బి.బెంజమన్ భారతి సచిత్రంగా, శాస్త్ర, సాంకేతిక పదాలను గూడ చేర్చి రూపొందించిన సింప్లిఫైడ్ డిక్షనరీ[136] విలువ తక్కువదిగాదు. దీని వ్రాతప్రతి హైదరాబాదులోని భారత గుణవర్ధక సంస్థలో ఉన్నది. విశేష వ్యయ ప్రయాసలకోర్చి డాక్టరు జి.యన్.రెడ్డిగారి పర్యవేక్షణలో ఆక్స్‌ఫర్డ్ కన్‌సైజు డిక్షనరీ ఛాయలలో తెలుగులో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రూపొందించిన శ్రీవెంకటేశ్వర ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు ఉన్నత ప్రమాణాలతో సిద్ధం చేయబడింది. మరికొన్ని చేర్పులు మార్పులతో యిది తెలుగు అకాడమీ తరపున ప్రచురణ కానున్నది. ఈ నిఘంటువు అత్యంత ప్రయోజనకరంగా ఉండగలదనీ, సాహిత్యంలో మకుటాయమానంగా విరాజిల్లగలదనీ పండిత లోకం ఆశిస్తున్నది. పైన ఉదహరించిన నిఘంటువులు గాక మరికొన్ని గూడ యీ శతాబ్దంలో వెలువడ్డాయి. వాటి వివరాలు అనుబంధంలో యివ్వబడ్డాయి.

## తెలుగు-సంస్కృతం-తెలుగు

అసాధారణమైన శబ్ద పరిపుష్టి గల సంస్కృత భాష ఒకప్పుడు తెలుగు ప్రభువులకు రాజభాషగా ఉన్నప్పటికీ, దాదాపు వెయ్యి సంవత్సరాల నుంచీ క్రమంగా వాడుకలో లేకుండా పోయింది. అంతమాత్రాన దీన్ని మృతభాష అనడం క్షమార్హం కాదు. కాని సంస్కృత భాషకు సాహిత్య గౌరవం ఎప్పుడూ పతాక స్థాయిలోనే ఉ

ంటుంది. భారతీయులు, భారతీయ సంస్కృతి ఉన్నంత కాలం అదే స్థాయిలో నిలుస్తుంది. ఇది చారిత్రక సత్యం. తొలి తెలుగు మహా కావ్యం సంస్కృతం నుంచి సంగ్రహపరచి అనువాదం చేయబడిన నాటి నుంచి నేటి వరకు సాహిత్య పరంగా తెలుగు వారికి సంస్కృతానికి సన్నిహిత సంబంధం ఉంది. సంస్కృత భాష తెలుగుసీమలో యితోధికంగా గౌరవింపబడుతున్నది. కాశీ కృష్ణాచార్యగారి వంటి ఉద్దండ పండితులు సంస్కృత భాషను విశేషంగా ప్రచారం చేశారు. విద్యార్థుల కోసం తొలిసారిగా ఆంధ్ర సంస్కృత నిఘంటువు[137]ను సిద్ధం చేసి 1949లో ప్రచురించారు. ఇటీవలే పుల్లెల శ్రీరామచంద్రుడు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారలు తయారుచేసిన ఆంధ్ర సంస్కృత కోశాన్ని[136]అ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించింది. ఇందు అచ్చతెలుగు పదాలను, తద్భవ పదాలకు సంస్కృత పర్యాయ పదాలు యివ్వబడ్డాయి. తత్సమ పదాలను గ్రహింపలేదు. ఈ రెండు నిఘంటువులు తెలుగు నుంచి సంస్కృత పర్యాయ పదాలు తెలుసుకోడానికి ఉపకరిస్తున్నాయి.

సంస్కృతం-తెలుగు ద్విభాషా నిఘంటువులను రెండురకాలుగా విభజింప వచ్చును. సంస్కృత నిఘంటువులకు తెలుగు, టీక, తాత్పర్యాలు సమకూర్చబడినవి. సాధారణంగా యివి లౌకిక భాషలో వెలువడిన శ్లోక నిఘంటువులు. పదానుక్రమణిక గ్రంథాంతంలో లేదా గ్రంథారంభంలో ఉంటుంది. ఇవి మొదటి తరగతికి చెందినవి. కేవలం తెలుగువారిని దృష్టిలో పెట్టుకొని అకారాది క్రమంలో తయారు చేయబడిన సంస్కృతాంధ్ర నిఘంటువులు రెండో తరగతికి చెందినవి. నేటి కాలానికి అకారాది నిఘంటువులే బహుళ ప్రచారంలో ఉన్నాయి. శ్లోక రూపంలో గల సంస్కృత నిఘంటువులలో అమరానికి సంస్కృతంలో దాదాపు 40 వ్యాఖ్యలు వచ్చాయి. వాటి ఛాయలో తెలుగులో దామరపు వెంకట సుబ్బశాస్త్రి[141] కళానిధి తిరు వెంకటాచార్య[143] తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్య[147], సరస్వతి వెంకట సుబ్బాశాస్త్రి[146], గారలు టీకలు వ్రాసి అధ్యయన సులభం చేశారు. అమరంలోని పదాలను అకారాదిగా కూర్చి సంస్కృతాంధ్రాలలో వ్యుత్పత్తులు, పర్యాయ పదాలు ప్రతి దానిని సూచిస్తూ కొత్తపల్లి సుందర రామయ్యగారు 1915లోనే అకారాద్యమర నిఘంటువు[138]ను సిద్ధం చేశారు. ఇది గాజేపల్లి కుక్కుటేశ్వరరావుగారి పరిష్కరణతో త్వరగా ప్రచురణ కానున్నది.

ఆ తర్వాత పర్యాయ పద సంచయాలు కలిగిన మేదినీకోశం[150], ధనంజయ నిఘంటువు[151], నానార్థ రత్నమాల[153], విశ్వకోశం[154], వైజయన్తి[156], హారావళి[167] మొదలైన శ్లోక నిఘంటువులకు టీకలు, గ్రంథాంతాలలో అనుబంధంగా అకారాది పట్టికలు సంతరింపబడ్డాయి. టీకలలోని తెలుగు అర్థాలు ద్విభాషా నిఘంటువుల అవసరాన్ని కొంతవరకు తీర్చాయి. మరొక దశలో శబ్దార్థ కల్పతరు[160], సర్వశబ్ద సమ్బోధి వ్యాఖ్యాయమ్[166] నిఘంటువులకు కూడ తెలుగు అర్థాలు చేర్చడం వలన మరింత ప్రయోజనకరంగా ఉన్నవి. పైగా యీ నిఘంటువులన్నీ తెలుగు లిపిలోనే ఉండటం వలన తెలుగు భాషకు మరింత చేరువగా ఉన్నాయనే భావన కలుగచేస్తున్నాయి.

కలకత్తా నుంచి 1821-57 సం॥ మధ్య కాలంలో ఎనిమిది సంపుటాలలో ప్రచురింపబడిన రాజా రాధాకాంతదేవుని శబ్దకల్ప ద్రుమమ్ తొలి అకారాది సంస్కృత నిఘంటువుగా కొందరు పేర్కొనడం జరిగింది. ఇది వాస్తవం కావచ్చు. కాని 1818లోనే సాగర తీరంలోని మచిలీపట్నానికి చెందిన మామిడి వెంకటాచార్యులుగారు శబ్దార్థ కల్పతరువు[158]ను తయారుచేశారు. అది 1961కి గాని శుద్ధ చైతన్యస్వామి గారి పరిష్కరణతో ముద్రణకు నోచుకోలేదు. వెంకటచార్యులు చూపిన మార్గంలో పిదప పా.ప. శ్రీనివాస రామానుజాచార్యులు, మంసు వెంకటయ్యశాస్త్రి, ఉత్పల వేంకట రంగాచార్యులు తయారుచేసిన సంస్కృతాంధ్ర నిఘంటువును[162] వావిళ్ళవారు 1942లో తొలిసారిగా ప్రచురించారు. దాదాపు యిదే తీరులో వెచ్చా వెంకటరామయ్యగారి సంస్కృతాంధ్ర నిఘంటువు[164] తయారైనది. ములుకుట్ల నాగభూషణాశాస్త్రులుగారు దేవతలు, నవగ్రహాలు, పంచభూతాలు, భూమి మొదలైన విషయాలపైగల పదాలను సంస్కృత పదోక్తి[159]లో తెలుగు అర్థాలలో వివరించారు. ఈ విధంగానే భాగవతులు లక్ష్మీపతి శాస్త్రిగారి సంస్కృతాంధ్ర సంఖ్యార్థ బోధిని 1924లో వెలువడింది. ఈ సంకేత నిఘంటువులు పునర్ముద్రణ కావలసిన అవసరం ఎంతో వుంది.

## తెలుగు-హిందీ-తెలుగు

చిరకాలంగా ఉత్తర భారతంలో ఉర్దూ పదాలు ఎక్కువగా గల హిందుస్థానీ భాష ప్రచారంలో ఉండేది. జాతీయోద్యమ దినాలలో దానిలో సంస్కృతం, పార్సీ, అరబ్బీ, తుర్కీ పదాలు హెచ్చుగా కల భాషను హిందీ అని పిలవడం ప్రారంభించారు. 1966లో వినాయక్ దామోదర్ సావర్కార్ నాయకత్వంలో స్ఫూర్తిని గ్రహించిన భారతీయ విద్యార్థి దళం, అభినవ భారత్ సంస్థ హిందీని జాతీయ భాషగా చేయాలని కోరాయి. 1917 నుంచీ గాంధీజీ హిందీ ప్రచారాన్ని ప్రారంభించారు. హిందీ ప్రచారం జాతీయోద్యమంలో ఒక భాగంగా రూపొందింది.

1918 ఇండోర్‌లో జరిగిన అలహాబాద్ హిందీ సాహిత్య సమ్మేళన వార్షికోత్స వాల సందర్భంగా హిందీని దేశ వ్యాప్తంగా ప్రచారం చేయడానికి రూపకల్పన చేయబడింది. అదే సంవత్సరం దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్థాపనలో దక్షిణ రాష్ట్రాలలో హిందీ ప్రచారానికి అంకురార్పణ ఏర్పడింది. తదనుగుణంగా తెలుగు దేశంలో పలుచోట్ల హిందీ పాఠశాలలు ప్రారంభమైనాయి. గ్రంథ ప్రచురణకు మార్గం ఏర్పడింది. ఈ తరుణంలో జంధ్యాల శివన్న శాస్త్రిగారు తెలుగు-హిందీ నిఘం టువు[170]ను సిద్ధం చేశారు. అది బాగా ప్రచారంలోకి వచ్చి విద్యార్థులకు బాగా ఉ పయోగపడింది. (శ్రీమతి) పి.సి.కామాక్షీరావుగారు తయారుచేసిన తెలుగు-హిందీకోశ్[169]ను దక్షిణ భారత హిందీ ప్రచార సభవారు ప్రచురించారు. జాతీయవాద కోమండూరి శఠగోపం గారు వాడుకలో గల లోకోక్తులను చేర్చి 1954లో ఆంధ్ర-హిందీ నిఘంటువును[168]ను ప్రచురించారు. ఇటీవలి కాలంలో ప్రయాగ హిందీ సాహిత్య సమ్మేళనం ఆయాబతుల హనుమచ్ఛాస్త్రి గారిచే తయారుచేయించిన తెలుగు హిందీ శబ్దకోశ్[171] ప్రత్యేకంగా పేర్కొనదగినది. ఇందు పదబంధాలు, సామెతలు, వ్యాకరణ నియమాలు అనుబంధంలో చేర్చబడ్డాయి. ఈ నిఘంటువులన్నీ ముఖ్యంగా అధ్యయన, అధ్యాపనలో మాత్రం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హెచ్చుగా ఉపయోగిస్తున్నాయి.

వాస్తవం ఆలోచించినట్లయితే హిందీ తెలుగు నిఘంటువుల ప్రయోజనం కూడ పైరీతికే పరిమితం చేయబడింది. గాంధీజీ ఆదేశానుసారం జంధ్యాల శివన్న శాస్త్రిగారు 1922లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ తరపున హిందీ తెలుగు నిఘంటువు[177]ను లోకానికి అందించారు. ఆ తర్వాత వెలువడిన పి.సి.కామాక్షీ రావుగారి రాయల హిందీ తెలుగు శబ్దకోశము[173], సాగి సత్యనారాయణగారి శబ్ద సింధు[174], చావలి సూర్యనారాయణ మూర్తిగారి సచిత్ర హిందీ తెలుగుకోశ్[175], పొక్కులూరి రామచంద్ర శర్మగారి హిందీ తెలుగుకోశ్[178] ప్రజాదరణను పొందాయి. హిందీ రాజభాషగా రూపొందాక భారతీయ భాషల్లో సాధారణంగా ఉపయోగించుకోవడానికి వీలయ్యే పదాలను "హిందీ వర్డ్సు కామన్ టు ఇండియన్ లాంగ్వేజెస్[182]" పేరుతో భారత విద్యా, విజ్ఞాన పరిశోధన మంత్రిత్వ శాఖ ప్రచురించింది. ఇది మిక్కిలి ప్రయోజనకరమైన నిఘంటువు. హిందీ భాషా వ్యాప్తికి జాతీయ సమైక్యతా భావాలను ప్రోది చేయడానికి వినియోగపడే కరదీపిక.

## తెలుగు-ఉర్దూ-తెలుగు

తెలుగునాట బహమనీ రాజులు, కుతుబ్‌షాహీ రాజులు, అసఫ్ జాహీ రాజులు ఉర్దూ భాషా సాహిత్యాలను బాగుగా పెంచి పోషించారు. గత శతాబ్దిలో క్రైస్తవ మిషనరీలు గూడ ఉర్దూ భాషకు మిగులసేవ చేశారు. తెలుగు భాషకు బ్రౌన్‌వలె ఉర్దూ భాషకు డాక్టర్ గిల్‌క్రిస్ట్ నిఘంటు, వ్యాకరణాదులను సంతరించాడు([10ఎ]). భాషకు నూతన పరిపుష్టిని తీసికొని వచ్చారు. ఉర్దూ భాష నేడు భారతదేశంలో ఏ యితర భాషకు తీసిపోని సాహిత్య ప్రతిపత్తిని కలిగియున్నది.

తెలుగుదేశంలో తెలంగాణా ప్రాంతం ఉర్దూ భాషకు పురిటిబిడ్డ. నిజాం కాలంలో తెలుగువారు సైతం ఉర్దూనే మొదటి భాషగా పాఠశాలలో చదివేవారు. పాలనా వ్యవహారాలన్నీ ఉర్దూలోనే సాగుతుండేవి. ఆ సమయంలో ప్రజావసరాలను తీర్చేందుకు తెలుగు-ఉర్దూ-తెలుగు నిఘంటువులు కొన్ని ప్రచురణ కావడం సహజం. తాడికొండ తిమ్మారెడ్డి దేశాయి తొలిసారిగా 1906లో శబ్దార్థ చింతామణి[185]ని సిద్ధం

చేశారు. ఇందు హిందీ పదాల ఉచ్చారణ కూడ వివరింపబడింది. 1954లో తెలంగాణాలో ప్రసిద్ధులు అయితంరాజు కొండలరావుగారు తెలుగు-హిందుస్థానీ నిఘంటువు[184], ఉర్దూ తెలుగు నిఘంటువు[186]ను గూడ సమకూర్చారు. హైదరాబాదు ఉర్దూ భాషకు అపారమైన సేవ చేసిన స్వచ్ఛంద సంస్థ అంజుమన్ తరఖ్ఖీ ఉర్దూ కె.గోపాలకృష్ణరావు గారిచేత తెలుగు-ఉర్దూ నిఘంటువు[183]ను, బిరుదురాజు రామరాజు గారిచేత ఉర్దూ-తెలుగు నిఘంటువు[189]ను సిద్ధం చేయించింది. ఈ రెండూ తెలుగు భాషకు దీప్తినిచ్చే మణిదీపాలు. ఈ ప్రయత్నాలకు ముందు గత శతాబ్దంలో 1894లో వెంకట సింహదరీ గజపతిరాజు వాత్స్యాయన్ బహర్ ఉల్-లుగాత్ పేరుతో ఉర్దూ-తెలుగు పదావళిని సంతరించారు. ఈ దశాబ్ద తొలి పాదంలో దత్తాత్రేయ నీల్‌కంఠ్ పాండవీ తయారుచేసిన ఉర్దూ తెలుగుకోశం[187] గూడ బాగా ఉపయోగపడింది. ఒక పరిమితమైన ప్రాంతంలో గల తెలుగువారికి, తెలుగు భాషపై అభిమానం గల మహమ్మదీయులకు యీ నిఘంటువులుప్రయోజనకరంగా ఉన్నాయి.

## మరికొన్ని భాషల నిఘంటువులు

తెలుగుతో ఇంగ్లీషు, హిందీ, సంస్కృతం, ఉర్దూ మొదలైన భాషలు కలసి ద్విభాషా నిఘంటువులు అనేకం ప్రకటింపబడటమే గాక తమిళం, మరాఠీ, కన్నడ, సవర, రష్యన్ భాషలో యీ కోవకు చెందిన కొన్ని నిఘంటువులు గూడ ప్రచురింపబడ్డాయి. ఇది తెలుగు భాషా విస్తృతికీ, తెలుగువారి ప్రభావానికి ప్రత్యక్ష నిదర్శనం. దాదాపు నూటయాభై సంవత్సరాల క్రితం సిద్ధం చేయబడిన శ్రీకోశం తొలి తమిళ-తెలుగు నిఘంటువని డాక్టరు చల్లా రాధాకృష్ణ శర్మగారి అభిప్రాయం. ఇది అముద్రితం. దీని వ్రాత ప్రతి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గ్రంథాలయంలో తాళదళ గ్రంథ విభాగంలో ఉంది. అకారాది క్రమంలో కూర్చబడిన యీ నిఘంటువులో తమిళ పదాలు గూడ తెలుగు లిపిలోనే యివ్వబడ్డాయి. కందాళై శేషాచార్యులుగారి ద్రావిడాంధ్ర నిఘంటువు[192] శ్రీవైష్ణవ పదజాలం హెచ్చుగా చేర్చబడింది. బి.ఎన్.కృష్ణస్వామి అయ్యర్ విద్యామాలిక[191] పేరుతో కూర్చిన తెలుగు

తమిళ నిఘంటువు అట్టే ప్రచారంలో లేదు. గత శతాబ్ద తుది పాదంలో మహారాష్ట్రతో సాహిత్య రీత్యా మనకు దగ్గర సంబంధం ఉండేది. అనేకమైన మరాఠీ నవలలు యీ శతాబ్ద తొలి పాదంలో తెలుగులోకి రావడం యిందుకు ప్రబలమైన ఉదాహరణ. త్యంబర్ గోవింద్ కిరానే ఉపయుక్త శబ్దసార్ సంగ్రహ్[193] పేరుతో తెలుగు మరాఠీ నిఘంటువును కూర్చారు. ఆంధ్ర కన్నడ ఉభయ భాషల్లో ప్రవీణుడు కె.సుబ్బరామప్పగారు ఒక ద్విభాషా నిఘంటువును సాహిత్య అకాడమీ తరఫున రూపొందిస్తున్నారు. లిపి ప్రచారంలో లేకపోవడంచేత దాదాపు అరవై ఏళ్ళ క్రితం గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు విపుల పరిశోధనతో, ప్రయాసతో కూర్చిన తెలుగు సవర నిఘంటువు[195] ప్రచారంలోకి రాకుండానే పోయింది. ఇటీవలి కాలంలో సోవియట్ విజ్ఞాన సర్వస్వ కార్యాలయం, మాస్కోలో ప్రకటించిన తెలుగు-రష్యన్ నిఘంటువు ప్రత్యేకంగా ప్రశంసింపదగినది. దీనికి సంపాదకులు ఉప్పల లక్ష్మణరావు. దీనికి అనుబంధంగా సోవియట్ ప్రజల కోసం వ్రాసిన సంక్షిప్త తెలుగు వ్యాకరణం ఉపయుక్తంగా ఉంది. బహు బాషా నిలయమైన భారతదేశంలో యీ నిఘంటువులు ఎంత ఎక్కువగా ప్రచురణ జరిగితే అంత మంచిది.

## పలు భాషల నిఘంటువులు

తెలుగు భాషా ప్రగతి ద్విభాషా నిఘంటువులతోనే ఆగిపోలేదు. మూడు నాలుగు భాషల మొదలుకొని పదహారు భాషల మేరకు కోశాలు ప్రచురణ కావడం ఆనందింపదగిన విషయం. 1890లోనే తెలుగు-హిందీ -ఫార్సీ భాషలు గల త్రిభాషా మంజరి[200]ని ఈమని సీతారామస్వామిగారు కూర్చారు. తెలుగు-హిందుస్థానీ-ఇంగ్లీషు తమిళ భాషలకు సంబంధించిన నాలుగు భాషల నిఘంటువు[201]ను దాసరి లక్ష్మణస్వామిగారు ప్రచురించారు. ముఖ్యంగా తెలుగు-తమిళం-మలయాళం-కన్నడం మొదలైన ద్రావిడ భాషలకు సంబంధజంచిన మస్‌బరో, ఎం.బి.ఎమెనో సిద్ధం చేసిన వ్యుత్పత్తి పదకోశం ద్రవిడియన్ ఎటియొలాజికల్ డిక్షనరీ[197], ఆర్.ఏ.సేతుపిళ్లే తదితరులు కూర్చిన ద్రావిడ భాషా సామ్య పదకోశం ద్రవిడియన్ కంపేరిటివ్

వొకాబ్యులరీ[198], తెలుగు వ్యాకరణ విపులీకరణలో జీవితమంతా కృషి చేసిన వఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారి ద్రావిడ భాషా సామ్యములు[199] మొదలైన గ్రంథాలు ద్రావిడ భాషా వికాస, విస్తృతులను శాస్త్రబద్ధంగా నిరూపించిన వెలుగు దీపికలు, తెలుగు ప్రజలు ఆదరించాల్సిన గ్రంథ రాజాలు.

## పద సూచికలు

ఆంధ్ర నామ సంగ్రహం, ఆంధ్ర నామ శేషం మొదలైన పద్య నిఘంటువులను వల్లించడం ద్వారా తెలుగు భాషను గాని యితర ప్రాంతీయ భాషలను గాని నేర్చుకుంటూన్న తరుణంలో పది సూచికలు(ఒకబ్యులరీస్) విశేషంగా ప్రచురితమ య్యాయి. ఇందులో వాడుకలోగల పదాలు, వాటికి ఒకటి రెండు అర్థాలు మాత్రం ఉంటాయి. ఇతర భాషలో వ్యవహారంలో గల పదాలను సులభంగా గ్రహించడానికి యివి ఎంతగానో ఉపయోగపడతాయి. తెలుగులో ముద్రణతో గ్రంథాలు వస్తున్న తొలి రోజులలో 1841లో ఇంగ్లీషు తెలుగు ఒకాబ్యులరీని కంపెనీ ఉద్యోగి జె.వి.కోలస్ కూర్చారు. ఆ తర్వాత తెలుగునకు, యితర భాషలకు సంబంధించిన అనేక పద సూచికలు వచ్చాయి. వాటిలో రంగాభట్ల గున్నయ్యశాస్త్రిగారి ఇంగ్లీషు-తెలుగు-ఒరియా ఒకాబ్యులరీ[209], బహుజనపల్లి సీతారామాచార్యులుగారి తమిళం-తెలుగు-ఇంగ్లీషు ఒకాబ్యులరీ[211], యం. మొదలియార్ గారి శబ్దార్థ చంద్రిక[221], పీటర్ పెర్సివల్ గారి హిందూస్థానీ-ఇంగ్లీషు-తెలుగు ఒకాబ్యులరీ[225] ముఖ్యమైనవి. వీటిలో హెచ్చుభాగం గత శతాబ్ద తుది పాదంలో వెలువడినవి. విదేశీ పాలనా ప్రభావం హెచ్చుగా ఉండటంచేత నాడు ప్రతి సూచికలోనూ ఇంగ్లీషు భాషకు స్థానం ఉండడం గమనించదగిన విషయం. ఈ పద సూచికలే తెలుగులో బృహత్తరమైన ఈ నిఘంటువులు తయారు కావడానికి దోహదం చేశాయి.

## పర్యావలోకన

తెలుగుతో సంబంధం గల నిఘంటువులను విహంగావలోకనం చేసినట్లుయితే

నేటికి దాదాపు పలు భాషలకు తెలుగుతో కలిపి సుమారు మూడు వందల నిఘంటువులు వచ్చాయి. స్థలాభావంచేత కొన్నిటి వివరాలు యింతకుముందు వివరింపబడలేదు. పరిశీలకులకు సులభగ్రాహ్యంగా ఉండేందుకు యీ దిగువ యివ్వబడుతున్నవి. భాషలకు యెదురుగా ఉన్న సంఖ్యలు అనుబంధంలలోని నిఘంటువులను తెలియజేస్తాయి.

1. తెలుగు-తెలుగు 11-95
2. తెలుగు-ఇంగ్లీషు 103-113, 201, 212, 214, 220, 224
3. ఇంగ్లీషు-తెలుగు 114-136, 197, 198, 202, 203, 203-209.
4. తెలుగు-సంస్కృతం 236అ-137
5. సంస్కృతం-తెలుగు 138-167
6. తెలుగు-హిందీ 168-171, 200, 220
7. హిందీ-తెలుగు 172-182
8. తెలుగు-ఉర్దూ 183-185
9. ఉర్దూ-తెలుగు 186-190
10. తెలుగు-తమిళం 191, 201, 214, 215, 216, 220, 221
11. తమిళం-తెలుగు 192, 10ఐ, 198, 211, 217
12. తెలుగు-కన్నడం 194, 213, 216, 220, 221
14. తెలుగు-సవర 195
15. తెలుగు-రష్యన్ 176
16. తెలుగు-ఫార్సీ 200

17. తెలుగు-హిందుస్థానీ 201, 214-216, 221

18. కన్నడం-తెలుగు 210

19. తెలుగు-మలయాళం 220

20. హిందూస్థానీ-తెలుగు 225

21. తెలుగు-ప్రాకృతం 33

22. తెలుగు-లాటిన్ 119

23. తెలుగు-జర్మన్ 119

24. తెలుగు-ఫ్రెంచి 119

25. తెలుగు-ఇటాలియన్ 119

పైన ఉదహరించిన నిఘంటువులు కాక మరికొన్ని నిఘంటువులు లండన్‌లోని ఇండియా ఆఫీస్ లైబ్రరీలోనూ, బ్రిటిషు మ్యూజియం లైబ్రరీ([10]ఒ)లోనూ ఉండవచ్చును. 1867 పూర్వపు ప్రచురణలు ఎక్కువ భాగం యీ రెండు గ్రంథాలయాలలో పదిలంగా ఉన్నాయి. వీటన్నిటి ఫోటో ప్రతులను ప్రోది చేసి సమగ్రమైన రీతిలో ద్విభాషా నిఘంటువుల నిర్మాణానికి కృషి చేయవలసి ఉంది. అది భాషా ప్రగతికే గాక జాతీయ సమైక్యతకు ఎంతగానో దోహదం చేస్తుంది.

# విషయ నిఘంటువులు

విజ్ఞాన శాస్త్రాలలోనైతేనేమి, సామాజిక శాస్త్రాలలో నైతేనేమి, మానవీయ శాస్త్రాలలోనైతేనేమి– ఈ శతాబ్ద ప్రారంభం నుంచి తెలుగులో బహుస్వల్పంగా రచనలు వస్తున్నాయి. సాహిత్యం మినహాయిస్తే గత డెబ్బయి ఏళ్ళ కాలంలో ఏడు వేలకు మించి పై విషయాలలో ప్రత్యేక రచనలు రాలేదంటే ఆశ్చర్యం లేదు. ఇటీవలి కాలంలో విషయ ప్రధానంగా పరిశోధన జరుగుతున్నందుచేతను, శాస్త్రీయ విషయాలు, సామాజిక శాస్త్రాలు తెలుగులో బోధిస్తున్నందువలనను తెలుగులో ఆయా విషయాలపై ప్రచురణ జరగడానికి అవకాశం ఏర్పడింది. తదనుగుణంగా ఇటీవల తెలుగులో విషయ ప్రధానమైన నిఘంటువులు వెలుగులోకి వస్తున్నాయి.

ప్రపంచ ప్రసిద్ధమైన ఇంగ్లీషు భాషలో నేడు అపారంగా పరిశోధన విషయ ప్రధానంగా జరుగుతూ వున్నది. ఈ పరిశోధనా ప్రభావంచేత ఏడాదికి ఒక్క ఇంగ్లీషు భాషలో లక్ష, డెబ్బయివేల వరకు వ్యాసాల రచన జరుగుతున్నట్లు సమాచార విజ్ఞానవేత్తలు అభిప్రాయపడుతున్నారు. శరపరంపరగా జరుగుతున్న రచననుబట్టి తెలుగులో మూలవిషయాలు (basic subjects) ఐదు వేల వరకు పెరిగాయని ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాలయ తత్వవేత్త డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ గారు అంచనా వేసి తన ద్విబిందు వర్గీకరణ విధానాన్ని తగినరీతిగా పరిష్కరిస్తున్నారు([10]చ). తెలుగులో విషయ ప్రధానమైన పరిశోధన అంకురార్పణ దశలోనే ఉంది. ఇది మొలకై ఫల పుష్పాదులు పండిననాడు మిక్కుటంగా గ్రంథాలు, వాటిని బట్టి కోశాలు రాగగలవనడంలో సందేహం లేదు.

విద్యార్థుల కవసరమైన పాఠ్య గ్రంథాలు మినహా తెలుగులో విషయ ప్రధానమైన ప్రచురణ గూడ తక్కువగా ఉండడం సహజం. ఇచట ఆయుర్వేద వైద్య విజ్ఞానంలో వచ్చిన సాహిత్యం ఒక మినహాయింపు. వాస్తవానికి ఒక్క ఆయుర్వేద వైద్యం మీద తెలుగులో సుమారు ఏడు వందల వరకు గ్రంథాలు ప్రచురింపబడినట్లు

ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ ప్రచురించిన శాస్త్రీయ వాఙ్మయ సూచిక([10]ఘ) వల్ల తెలుస్తుంది. ఈ శాఖలో గురజాడ శ్రీరామమూర్తి గారు 1887లోనే వైద్య నైఘంటిక పద పారిజాతాన్ని[231] ప్రకటించారు. ఆయుర్వేద వైద్యంలో మేటి పండితుడు డి.గోపాలాచార్యులుగారి ఆయుర్వేద పరిభాష[227], శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి వైద్యక పరిభాష[230], వేటూరి శంకర శాస్త్రిగారు సంపాదించిన వైద్య నిఘంటువు[232] యీ కోవకు చెందిన గ్రంథాలే. వేటూరి వాసుదేవ శ్రాస్తిగారు వస్తు గుణ ప్రకాశిక[237] అనుబంధంలో దేశీయ వైద్యంలోని పదాలు అర్థ సహితంగా అమర్చారు. సంస్కృత సాహిత్యంలో మణిపూసలైన చరకం, శసుత్క, శార్ఙ్గధర సంహిత మొదలైన ఉద్గ్రంథాల్లోని సంస్కృత పదజాలాన్ని పైన వివరించిన నిఘంటువులలో కూర్పడం జరిగింది. అయితే వేటూరి శంకరశాస్త్రి, ముదిగొండ గోపాలరావుగారలు ఆంగ్లంలోని శరీర శాస్త్ర పదాలకు వైద్య శారీర శబ్దకోశం[270] పేరున సంస్కృతంలోనూ, తెలుగులోనూ అర్థాలను రూపొందించారు. వీరితోబాటు వేమవరపు వెంకటరామ శర్మగారు ఆంగ్ల ఆంధ్ర వైద్య నిఘంటువు[242] పేర హెూమియో వైద్య పదాలను, బిస్మిల్లా హ్రహిమానిర్రహీం యూనాని మూలికా తెలుగు నిఘంటువు[229] పేర యూనాని వైద్య పదాలకు నిఘంటువులు కూర్చి వైద్య విజ్ఞానానికి దోహదం చేశారు.

పారిభాషిక పదావళి విషయంలో దిగవల్లి వెంకట శివరావుగారు విశేషమైన కృషి చేసి, రాజకీయ, ఆర్థిక, న్యాయ, వ్యాపారాది వాస్త్రాలకు వ్యవహార కోశాన్ని[265] గణిత, రసాయన, వృక్ష, జీవ శాస్త్రాలకు శాస్త్ర పరిభాష[266]ను సంతరించారు. ఇదే విధంగా తిరుమల వెంకట రంగాచార్యులుగారు పారిభాషిక పదకోశాన్ని[249], కొండేపూడి లక్ష్మినారాయణగారు సాంకేతిక పదకోశాన్ని[269] కేవలం విజ్ఞానశాస్త్రం(ప్యూర్ సైన్సెస్) లోని పదాలకు పరిమితం చేసి సమకూర్చారు. వి.తిరువెంకటాచార్యులు గారు కేవలం గణిత శాస్త్రంలోని పదాలకు గణిత పారిభాషిక పదము[244]లను పి.బాలంకేశ్వరరావు గారు పదార్థ విజ్ఞానశాస్త్ర పారిభాషిక నిఘంటువు[247]ను ప్రత్యేకంగా రూపొందించారు. శాసన న్యాయ, పరిపాలన శాఖలలో ఉపయోగించే

పదజాలానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సచివాలయం వారు పారిభాషిక పదకోశాన్ని[248] సిద్ధం చేశారు. తెలుగు పాలనభాషగా రూపొందుతున్న యీ తరుణంలో యీ విధమైన నిఘంటువుల ప్రయోజనం యెంతో వుంది. ఇంటర్, డిగ్రీ తరగతులకు పాఠ్య గ్రంథాలు సిద్ధం చేయడానికి ఏర్పడిన తెలుగు అకాడమీ పారిభాషిక పదకోశాలను సిద్ధం చేయడంలో అపారమైన కృషి చేసింది[10]ఉ. ఆయా శాస్త్రాలలో సుప్రసిద్ధులైన పండితుల సాయంతో[23] విషయాలపై దాదాపు లక్ష పదాలకు కోశాలు[250-265] సిద్ధం చేసింది. అకాడమీ స్వీకరించిన విషయాలలో గణితం, సాంఖ్య, గృహ నిర్వహణ, చరిత్ర, రాజనీతి, ప్రభుత్వ పాలన, తర్కం, భాష, భూగోళం, వాణిజ్యం, భౌతిక, రసాయన జంతు, వృక్ష- యిత్యాది శాస్త్రాలు ముఖ్యమైనవి. హిందీని మినహాయిస్తే ఒక్క ఐదేళ్ళ కాలంలో ఏ ప్రాంతీయ భాషలోనూ యింత వేగంగా పదావళి రూపొందించబడలేదంటే ఆశ్చర్యం లేదు. ముసాయిదా రూపంలో అకాడమీ ప్రచురించిన యీ కోశాలు త్వరలో పూర్తి రూపంలో ప్రచురిస్తే యెంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

భాషా ప్రాచ్య విజ్ఞాన సంబంధ విషయాలలో ఆర్.ఆర్.హరిగారు సంకేత పదకోశాన్ని[234], కనుపర్తి వెంకటరావు, శ్రీ నిత్యానందులవారు సంఖ్యానామార్థ ప్రకాశిక[235]ను ప్రచురించారు. అముద్రితంగా వున్న ముసునూరి వెంకటశాస్త్రి గారి శాస్త్ర పారిభాషిక పదకోశం యీ కోవకు చెందిందే.

కార్యాలయంలోనూ, పాఠశాలలోనూ అనువాదాలకు సహాయకారిగా ఉండేందుకు ట్రాన్స్‌లేషన్ గైడ్[240,246] నమూనాలను పోలిన ఎన్నో రచనలు వచ్చాయి. వాటిలో చాల భాగం నేడు అలభ్యం. బైబులు అధ్యయనానికి ఉపయోగించే తెలుగు బైబులు నిఘంటువు[239] ఒకప్పుడు బాగా ప్రచారంలో ఉండేది.

ఈ విధంగా యీ శతాబ్ద కాలంలో విషయం ప్రధానంగా మరికొన్ని చిన్న చిన్న కోశాలు వచ్చాయి. ఇవి ఎంత ఎక్కువగా బయలుదేరితే అంతగా శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి కావడానికి, దేశ ప్రగతికి దోహదం చేయడానికి వీలున్నది. విషయం

ప్రధానంగా వచ్చిన నిఘంటువులన్నిటినీ ఒక్కసారి పర్యావలోకం చేసినట్లయితే అవి యీ దిగువ ఉదహరించిన విషయాలకు ప్రాతినిధ్యం వహిస్తాయని బోధపడుతుంది. విషయాల కెదురుగా ఉదహరించిన అంకెలు అనుబంధంలోని నిఘంటువులను తెలుపుతాయి.

1. అర్థశాస్త్రం 250, 266
2. అలంకార శాస్త్రం 234, 251
3. ఆయుర్వేదం 227, 228, 230-233, 234,237,275,276
4. కమ్మరం 90
5. కుమ్మరం 90
6. గణితశాస్త్రం 244, 249, 252, 267, 269
7. గృహ నిర్మాణ శాస్త్రం 253
8. గ్రంథ శాస్త్రం 245, 271
9. గ్రంథాలయ శాస్త్రం 238
10. చరిత్ర 253
11. చేనేత 89
12. జంతు శాస్త్రం 255,269
13. జీవ శాస్త్రం 267
14. జ్యోతిష శాస్త్రం 234, 249
15. తత్త్వ శాస్త్రం 249, 256
16. తర్క శాస్త్రం 234, 256
17. న్యాయ శాస్త్రం 240, 248, 266, 272, 273
18. ద్రవ్యాలు

19. పౌరశాస్త్రం 254అ.
20. ప్రభుత్వ పాలన 246, 248, 254
21. బైబుల్ 239, 241
22. భాషా శాస్త్రం 257
23. భూగోళం 249, 257
24. భూ విజ్ఞానం 257
25. భౌతిక శాస్త్రం 247, 259, 269
26. మనో విజ్ఞానం 256
27. మానవ శాస్త్రాలు 265
28. మీమాంస 226, 234
29. యూనాని 229
30. రంగస్థల శాస్త్రం 261
31. రసాయన శాస్త్రం 249, 260, 267, 269
32. రాజనీతి 254, 266
33. వాణిజ్య శాస్త్రం 272, 266
35. వాస్తు 45
36. వ్యవసాయ శాస్త్రం 234, 243
37. వృక్ష 249, 262, 267, 269
38. వ్యాకరణ శాస్త్రం 249, 264
39. శరీర శాస్త్రం 249, 269, 274
40. శాసనాలు 248
41. సంగీతం 236

42. సంఘ సంక్షేమం 262

43. సంఖ్యా సంకేతాలు 235

44. సమాజ విజ్ఞానం 265

45. సహకారం 266

46. సాంకేతిక విజ్ఞానం

47. సాంఖ్యా శాస్త్రం 252

48. హోమియో వైద్యం 242

ఈ విధంగా మరికొన్ని ప్రధాన విషయాలు, మూల విషయాలపై నిఘంటువులు వెలువడకపోయినా చాల విషయాలపై పదాలు ఆయా సంబంధ నిఘంటువులలో చేరిపోయాయి.

## సమగ్రాంధ్ర నిఘంటువులు

వివిధ శాఖలలో పెరుగుతున్న విజ్ఞానాన్ని అనుసరించి నేడు నాలుగు విషయాలపై సమగ్రాంధ్ర నిఘంటువుల అవసరం కనిపిస్తోంది.

1. భాష సాహిత్యాలు
2. సామాజిక శాస్త్రాలు
3. మానవీయ శాస్త్రాలు(ఇతర)
4. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలు

సమగ్రమైన తెలుగు నిఘంటువును భాషా విషయంలో తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ముందుగా పద ప్రయోగ కోశాలు, మాండలిక పదకోశాలు, వృత్తి పదకోశాలు, సిద్ధం చేయిస్తూ ఉంది. ఇవన్నీ శాస్త్రీయ దృష్టితో తయారుచేయ సంకల్పించిన నిఘంటువుకు ముడి సరుకుగా వినియోగిస్తాయి. ఇవి లేనిదే సమగ్రమైన రీతిలో నిఘంటువు తయారు చేయడం దుర్లభం. కాగా తెలుగు

అకాడమీ ఇంటర్, డిగ్రీ తరగతులలో ఉపయోగించే పదజాలాన్ని చాలవరకు సిద్ధం చేసింది. ఈ పదజాలానికి వివరణలు సిద్ధంచేసి, సచిత్రంగా సమగ్రంగా సామాజిక శాస్త్రాలలో, మానవీయ శాస్త్రాలలో, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలలో నిఘంటువులు ప్రకటిస్తే మానవాళికి మహోపకారం చేసినట్లవుతుంది. డాక్టరు రఘువీర 1955లో Comprehensive Enlgish-Hindi Dictionary ని లక్షన్నర పదాలతో సిద్ధంచేసి 1975 నాటికి 20 లక్షల పదాలతో సర్వ సౌష్ఠవమైన బృహత్తర నిఘంటు నిర్మాణాన్ని ఆకాంక్షించారు[10]జే. వారు 1963లో దురదృష్టవశాత్తు కారు ప్రమాదంలో కాన్పూరు వద్ద మరణించకుండా ఉంటే ఆ కార్యాన్ని వారు సాధించేవారు. ఆ సాహసం, పట్టుదల, ధైర్యం మనకు కావాలి. ఆనాడు తెలుగులో సమగ్రమైన నిఘంటు రచన సులభమౌతుంది. ఆ మంచి రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

## అనుబంధం-1(రెఫరెన్సెస్)


1. వెంకటరమణాచార్యులు మేడేపల్లి నిఘంటు చరిత్ర, పుట-1.

2. Mujumdar, R.C.Ed.Vedic Age,(Hisotyr and culture of the Indian people)p.225.

3. నిఘంటు చరిత్రము, పుట-3.

4. శుద్ధ చైతన్యస్వామి, శబ్దార్థ కల్పతరువు-భూమిక, పుట-37.

5. వెంకటరమణయ్య, బులుసు, నిఘంటువులకెక్కని పదములు, భారతి జూన్, పుట-511-516.

6. వెంకట సీతాపతి గిడుగు, ఆంధ్ర శబ్దరత్నాకరము పీఠిక పుటలు 3,18.

7. కామేశ్వరరావు, చేకుమళ్ళ, భారతి ఆగస్ట్ 1957, పుట-61-67.

8. Whiltaker, Kenneth, Dictionaries 1966 p.12.

9. రామయ్య పంతులు, జయంతి, ఆంధ్ర నిఘంటు నిర్మాణ పద్ధతి -పుట 7.

10. వెంకటరావు, నిడుదవోలు, జయరామ నానార్థ నిఘంటువు-ఉపోద్ఘాతం, పుట-13.

10అ. రామభద్రుడు, అయ్యలరాజు, హంస వింశతి.

10ఆ. Ramain Pantulu,k Jayanti, Dranidian Lestievgraphy.

10ఇ. వీరభద్రరావు, కొత్తపల్లి, సి.పి.బ్రౌన్(1798-1884) పుట-149.

10ఈ. రావు, కె.వీరభద్రరావుగారి సి.పి.బ్రౌన్ గ్రంథ సమీక్ష భారతి-జూలై 1963, పుట-88.

10ఉ. బంగోరే, తాతాచార్య కథలు, పుట 19.

10ఊ. Kaye, G.R.catalogue of MSS in Europeon Languages in India Office Libreary-Vol II, part II.

10ఎ. Thomas, Julla. Letters from Madras, 1946, p.116.

10ఏ. ఉర్దూ వాఙ్మయ పోషణము, తెలుగు విజ్ఞాన సర్వస్వము, 4వ సంపుటి, పుట 733.

10ఐ. రాధాకృష్ణశర్మ, చల్లా ఆంధ్రపత్రిక ఆనంద నామ సంవత్సరాది సంచిక, పుట 65.

10ఒ. Barnet, LD.catalogue of the Telugu Books in the Library of British Museum, 1912.

10ఓ. వీరభద్రరావు, కొత్తపల్లి, తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావం 1960, పుట-259.

10ఔ. తారానాథ్, కె.డాక్టరు రఘువీర, పుట 3.

10అం. రాధాకృష్ణ, బూదరాజు, వ్యవహారిక భాషా వికాసం 1972, పుట 3, 68.

10అః. రమణారెడ్డి, కె.వి.మహోదయం, గురజాడ జీవితం, సాహిత్యం 1969, పుట 256.

10క. లక్ష్మీపతిశాస్త్రి, భాగవతుల, నిఘంటువులు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, సంపుటి 10, సంచిక 5,6.

10ఖ. రామారావు. భాగవతుల తెలుగులో శాక్య పదములపై చిన్నచూపు. భారతి, జనవరి 1968, పుట 39-45.

10గ. పద్మనాభశర్మ, ఉమాపతి ప్రాంతీయ దేశ్య పద నిఘంటువు, భారతి, నవంబరు 1968, పుట 56-63.

10ఘ. లక్ష్మీరంజనం ఖండవల్లి, ఆకాశవాణి, శబ్దకోశం(గ్రంథ సమీక్ష), భారతి, జులై 1971 పుట 34-39.

10చ. Ranganathan, S.R. Color Classification 7th Edn. A preview (1971) A reprint from Library Science with a slant to Documentation.

10ఛ. Sharma, M.D. and others, Indian Reference Sources 1972.

10జ. Seshagiri Rao, K.R. Studies in the History of Telugu Journalism 1968.

10ఝ. వెంకటసుబ్బయ్య, వెలగా, శాస్త్రీయ వాఙ్మయసూచిక, 1967.

10ట. Grierson, G.A. Linguistic Survey of India, 1906.

10ఠ. A Catalogue Raisonne of Oriental manuscripts-Madras 1857.

10డ. C.P.Brown, The Zilla Dictionary in the Roman Character 1852.

10ఢ. Telugu Academi-Sixth Annual Report(1973-74), p.17.

10ణ. తెలుగు విజ్ఞాన సర్వస్వము 6 సంపుటి, పుట 721.

10త. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము 1 సంపుటి, పుట 548.

10థ. దోణప్ప, తూమాటి, సమగ్రాంధ్ర మాండలిక పదకోశం ఆవశ్యకత (తెలుగులో కొత్త వెలుగులు) పుట 62.

## అనుబంధం-2 నిఘంటువుల వివరాలు

11. అకారాది దేశీయాంధ్ర నిఘంటువు. కర్త గణపవరపు వెంకటకవి, అముద్రితం.

12. ఆంధ్ర నామ సంగ్రహము. కర్త పైడిపాటి లక్ష్మణకవి, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1913, 2,3, 115, 31 పు. సటీక.

13. ... ...సటీక, బెందగిరి నాగయ్య, కర్నూలు, టి.బాలనాగయ్యచెట్టి, 1945.

14. -గట్టా ఆదినారాయణశ్రేష్ఠి, 1876, సటీక పు. 76.

15. -సౌభాగ్య రత్నాకర ముద్రాక్షరశాల, 1903, పు. 39.

16. -జీవరక్షా ముద్రాక్షరశాల, 1809, పు. 95.

17. -ఆనంద ముద్రణాలయం, (మద్రాసు), 1879, 1879, పు. 48.

18. -1866 పు. 52(పూర్తి వివరాలు తెలియడం లేదు)

19. ఆంధ్ర నామ సంగ్రహము, ఆంధ్రనామ శేషము-పైడిపాటి లక్ష్మణకవి, ఆడిదం సూరనకవి, మద్రాసు, పమ్మి త్యాగరాయసెట్టి, 1915, పుట 88(సటీక).

20. ఆంధ్ర నామ శేషము, కర్త ఆడిదము సూరనకవి, మద్రాసు సరస్వతీ నిలయ ముద్రాక్షరశాల, 1873, పు. 16.

21. ఆంధ్ర నిఘంటు చతుష్కము, విశాఖపట్నం, ఆర్ష ముద్రాక్షరశాల 1891, పు. 123.

22. ఆంధ్ర నిఘంటు త్రయము, టీక, నేదునూరి గంగాధరం, రాజమండ్రి, కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్, 1951, పు. 308.

23. ... ...టీక, జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, సికిందరాబాదు, కొండా శంకరయ్య, 1951, 264, పు. 39.

24. ...టీక, పురాణం నారాయణ తీర్థులు, 1921, పు.279.

25. ...టీక, తంజనగరం తేపప్పెరుమాళ్ళయ్య, మద్రాసు, వేమూరు వెంకటకృష్ణయ్య సెట్టి, 1913, VI, పు.216

26. ఆంధ్ర పద విధానము, కర్త తూము రామదాసకవి, టీక శేషాద్రి రమణ కవులు, వరంగల్లు, కాకతీయ గ్రంథమాల, 1839, 10, పు. 511.

27. ఆంధ్ర పదాకరము, కర్త రాజా త్యాడపూసపాటి వీరపరాజు, మద్రాసు, వసు రత్నాకర ముద్రాక్షరశాల, 1897, పు.164.

28. ఆంధ్ర భాషా రత్నాకరము, కర్త: పైడిపాటి లక్ష్మణకవి, అముద్రితం.

29. ఆంధ్ర భాషార్ణవము, కర్త: కోటివెంకనార్య, పరి: పరవస్తు వెంకటరంగనాథ స్వామి, మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1931, పు.103.

30. –మద్రాసు, చింతామణి ముద్రాక్షరశాల, 1899, 101 పు.

31. కవి చౌడప్ప సీస పద్య నిఘంటువు. మద్రాసు ప్రభుత్వపు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగార పత్రిక, 1950, సంపుటి 3, సంచిక 2. పు.55–70.

32. జయరామ నానార్థ నిఘంటువు కర్త కలవటాల జయరామారావు, అముద్రితం.

33. దేశ్య నామార్థకోశము. కర్త రామాయణము కృష్ణయామాత్య. విశాఖపట్నం, సకల విద్యావర్ధని, 1897, 10, 23 పు.

33అ. నానార్థ దీపిక, ములుగు చంద్రమౌళిశాస్త్రి, తెనాలి, ఎస్.వి.ప్రెస్, 1915, పు.30, 98 పద్యాలు.

34. నానార్థ నిఘంటువు, కర్త: పైడిపాటి లక్ష్మణకవి(లక్ష్మణ మంత్రి) భారతి ఆగస్టు 1956, పు.68–76.

35. నానార్థ నిఘంటువు కర్త: పైడిపాటి లక్ష్మణకవి, భారతి జనవరి 1957.

36. నానార్థ నిఘంటువు కర్త:సీతారామ సోమయాజి, మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1950.

37. నానార్థ శతకము, కర్త: కోగంటి దుర్గామల్లికార్జునరావు, పామర్రు, భారతీ సమితి, 1961, 8, 20 పు.

37అ. నానార్థ శివశతకము, రొంపెచర్లవాసి సంపా: ముల్లుపట్టు రామారెడ్డి, నెల్లూరు, వడ్లమూడి రామయ్య, 134 కంద పద్యాలు.

38. ప్రగడపువారి కందములు. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో ప్రకటింపబడినవి.

39. వెంకటేశాంధ్రము. కర్త: గణవరపు వెంకటకవి. కాకినాడ, సుజనరంజనీ ముద్రాక్షర శాల, 1893, పు.24.

40. సర్వాంధ్ర సార సంగ్రహము, కర్త: అమలాపురపు సన్యాసికవి, అముద్రితం.

41. సాంబ నిఘంటువు, కర్త: కస్తూరి రంగకవి. మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1913, పుట 144.

42. ...మద్రాసు, హిందూ ముద్రాక్షరశాల,(శాలివాహన) 1782, పు.96.

## తెలుగు గద్య నిఘంటువులు

43. ఆకారాది తెలుగు నిఘంటువు, కర్త, చిన్నయసూరి. ఆముద్రితం. ఒకప్పుడు దీని వ్రాత ప్రతి కాకినాడ, ఆంధ్ర సాహిత్య పరిషత్ కార్యాలయములో ఉండేది.

44. అలఘు కౌముది, కర్త, బహుజనపల్లి సీతారామాచార్యులు. మద్రాసు, రచయిత, 1872. 14, 42 పు.

45. ఆంధ్ర క్రియాస్వరూప మణి దీపిక. కర్త – విశ్వనాథ సత్యనారాయణ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1962, 6, 908, పు.16.

46. ఆంధ్ర దీపిక, కర్త: చుందూరు రంగనాయకులు మద్రాసు, వివేక కళానిధి ముద్రాక్షరశాల, 1885, 6, 482 పు.

47. ఆంధ్ర దీపిక, కర్త: మామిడి వెంకటాచార్యులు, పరిశుద్ధ చైతన్యస్వామి, మచిలీపట్నం, వాసవీ గ్రంథ ప్రచురణసమితి, 1965, 14, 811 పు.

48. ఆంధ్ర ధాతుమాల, కర్త: చిన్నయసూరి, కాకినాడ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1930, 6, 92 పు.

49. ఆంధ్ర నానార్థ శబ్ద నిఘంటువు కర్త: తాళ్ళపాక తిరువెంగళనాథుడు, పరి: హుస్నాబాద నాగలింగ శివయోగి. మహబూబ్‌నగర్, వెంకటేశ్వర బుక్ డిపో, 1966, 250 పు.

50. ఆంధ్ర నామ సర్వస్వము అను తెలుగు నుడికడలి, కర్త: ముసునూరి వెంకటశాస్త్రి, రాజమండ్రి, 1971, VIII, 424 పు.

51. ఆంధ్ర పద పారిజాతము 2 సం॥ కర్త: గురజాడ శ్రీరామమూర్తి, మద్రాసు, శారదా నిలయ ముద్రాక్షరశాల, 1887, 1888, 794 పు.

52. ఆంధ్ర వాచస్పత్యము 3 సంపుటి, కర్త: కోట్ర శ్యామల కామశాస్త్రి, తెనాలి, ఓరియంట్ పబ్లిషింగ్ కం. 1953, 631, 484, 44 పు.

53. ఆంధ్ర శబ్ద రత్నాకరము 3 సంపుటి, కర్త: చెలమచెర్ల రంగాచార్యులు, విజయవాడ, వెంకట్రామ అండ్ కో. 1967–1970, 80, 1296, 48, 1234, 49, 52, 1235, 23, 6 పు.

54. ఆంధ్ర శబ్ద రత్నాకరము, కర్త: పి.దేవరాజు పెరుమాళ్ళు 1886.

55. ఆంధ్ర సాహిత్య సర్వస్వము, కర్త: కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, మద్రాసు, ప్రసాద్ అండ్ కో 1948, 100, 280 పు.

56. ఓరుగల్లు పదజాలము, కర్త: మామిడి వెంకటాచార్యులు కావచ్చునని బ్రౌన్ వూహ. అముద్రితం.

57. కర్కంబాడి నిఘంటువు, సంకలనకర్త: సి.పి.బ్రౌన్ అముద్రితం.

58. జీవద్భాషా నిఘంటువు, కర్త: నేదునూరి గంగాధరం, అసంపూర్తి, అముద్రితం.

59. జెంటూ నిఘంటువు, అముద్రితం, అలభ్యం.

60. తెలుగు నిఘంటువు, కర్త: చిలుకూరి నారాయణరావు, అసంపూర్తి అముద్రితం.

61. తెలుగు నిఘంటువు(టేబుల్ డిక్షనరీ) కర్త: గిడుగు వెంకట సీతాపతి, అసంపూర్తి, అముద్రితం.

62. తెలుగు నిఘంటువు పరి: జి.ఎన్.రెడ్డి, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1973, 12, 854 పు.

63. తెలుగు నుడి కడలి, కర్త: మారేపల్లి రామచంద్రశాస్త్రి, అసంపూర్తి, అముద్రితం.

64. నన్నయ ఆచ్చిక పదకోశము. కర్త: పెనుమత్స సత్యనారాయణరాజు, అముద్రితం.

65. తెలుగు వ్యుత్పత్తి పదకోశము, సంపా: తూమాటి దొణప్ప, అముద్రితం.

66. పదార్థమంజరి, కర్త: శ్రీశైలం తెన్న రంగయ్య, 1872.

67. పురుషోత్తమ కవీయము, కర్త: నాదెళ్ళ పురుషోత్తమ కవి, మద్రాసు, ఆర్యానంద ముద్రాక్షరశాల, 1918, 368 పు.

68. బాలచంద్రోదయము, కర్త: బహుజనవల్ల సీతారామాచార్యులు, మద్రాసు, కలారత్నాకరమ్ ప్రెస్ 1871, 2, 48 పు.

69. రాఘవ నిఘంటువు కర్త: తణుకు రామారావు, ఆత్రేయపురం, చిదంబర గ్రంథమాల, 1933, 8. 272 పు.

70. రామచంద్ర విద్యార్థికోశము, కర్తలు, పూతలపట్టు శ్రీరాములురెడ్డి, తాళ్ళూరు ఆర్ముగంపిళ్ళె, మచిలీపట్నం, త్రివేణి పబ్లిషర్సు, 1961.

71. లఘుకోశము, కర్త: దుగ్గిరాల వెంకటపూర్ణ భుజంగశర్మ, తెనాలి, ఓరియంట్ పబ్లిషింగ్ కం. 1956, 8, 393, 36 పు.

72. లక్ష్మీనారాయణీయము, కర్త: కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రి, కడప, సకలానంద ముద్రాక్షరశాల, 1907, 23, 834 పు.

73. వావిళ్ళ నిఘంటువు, 4 సంపుటాలు, కర్తలు: శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి బులుసు వెంకటేశ్వర్లు, వేదము లక్ష్మీనారాయణశాస్త్రి, మద్రాసు, వావిళ్ల రామస్వామి స్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1949-1969-2740 పు.

74. విద్యార్థి కల్పతరువు అను ఆంధ్ర భాషా విషయ సర్వస్వము కర్త: ముసునూరి వెంకటశాస్త్రి, విజయవాడ, వెంకట్రామ అండ్ కో, 1959-1967, 20, 686, 6, 1044 పు.

75. వివేక దీపిక, కర్త: టేకుమళ్ళ రాజగోపాలరావు, త్రివేండ్రం, కర్త: 1911, 28 పు.

76. వైకృత దీపిక కర్త: బహుజనపల్లి సీతారామాచార్యులు, మద్రాసు, వై.సంజీవయ్య, 1900, 117 పు.

77. శబ్ద కౌముది, కర్త: శిరోభూషణం రంగాచార్యులు, విజయవాడ, వెంకట్రామా అండ్ కో, 1952, 2, 580 పు. తొలి ముద్రణ 1915.

78. శబ్ద భాస్కరము, కర్త: పాలావజ్జుల రామారావు, పరి: దువ్వూరి వెంకటరమణశాస్త్రి, అంగలూరు, హరనాథ గ్రంథ మండలి, 1935, 16, 300 పు.

79. శబ్ద రత్నాకరము, కర్త: బహుజనపల్లి సీతారామాచార్యులు, అనుబంధకర్త, నిడదవోలు వెంకటరావు, మద్రాసు, స్కూల్ బుక్ అండ్ లిటరేచర్ సొసైటీ, 1919, 28, 818 పు. తొలి ముద్రణ 1885.

80. శబ్దార్థ చంద్రిక, కర్త: మహాకాళి సుబ్బారాయుడు, పరి: వేదము లక్ష్మీనారాయణశాస్త్రి, మద్రాసు, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్. తొలి ముద్రణ 1893, దీనికి సంగ్రహ ప్రతి గూడ కలదు.

81. శబ్దార్థ రత్నాకరము, కర్తలు: వారణాసి వెంకటేశ్వర్లు, ఉత్పల వెంకట రంగాచార్యులు, కర్నూలు, బాల సరస్వతీ బుక్ డిపో,1972, 6, 811 పు.

82. శబ్దార్థ రత్నావళి, కర్త: కె.వైయాపురిశెట్టి, మద్రాసు, కె.వైయాపురి శెట్టి అండ్ సన్స్, 1897, 4, 284 IV పు.

83. శబ్దార్థ దీపిక కర్త: ముసునూరి వెంకటశాస్త్రి, సికింద్రాబాదు, దాచేపల్లి కృష్ణయ్య అండ్ సన్స్, 1756, 17, 14, 29, 25 పు. దీనికి సంగ్రహ ప్రతి కూడ కలదు.

84. శాసన శబ్ద కోశము(ఆంధ్ర దేశము) కర్త: కుందుర్తి ఈశ్వరదత్తు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1967, 134, 11, 324, 97, 28 పు.

85. సూర్యరాయాంధ్ర నిఘంటువు, 7 సంపుటి, కర్తలు: జయంతి రామయ్య పంతులు, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి, తదితరులు. కాకినాడ, ఆంధ్ర సాహిత్య పరిషత్, 1936-1958, సుమారు 7000 పుటలు.

## మాండలిక పదకోశాలు

86. మాండలిక వృత్తి పదకోశం. ప్రథమ సంపుటి వ్యవసాయ పదాలు. కర్త: భద్రిరాజు కృష్ణమూర్తి, సహాయకుడు: తూమాటి దొరప్ప, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1962, 8, 130, 555 పు.

87. మాండలిక వృత్తి పదకోశం, రెండవ సంపుటి. చేనేత, కర్త: డాక్టరు భద్రిరాజు కృష్ణమూర్తి, సహా: పోరంకి దక్షిణామూర్తి, హైదరాబాదు, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ, 1971, 53, 464 పు.

88. మాండలిక వృత్తి పదకోశం మూడవ సంపు. కమ్మరం, కుమ్మరం, కంసాలి పని, కర్త: డాక్టరు జి.ఎన్.రెడ్డి హైదరాబాదు, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ ప్రచురణలో ఉంది.

89. మాండలిక వృత్తి పదకోశం. నాలుగవ సంపుటి. వాస్తు పదజాలం, కర్త: బూదరాజు రాధాకృష్ణ హైదరాబాదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1968, 10, 100, 574 పు.

90. మాండలిక పదకోశం. కర్త: మరుపూరు కోదండరామిరెడ్డి, తదితరులు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1970, 13, 405 పుటలు.

## తెలుగు జాతీయాల కోశాలు

90అ. జాతీయాలు-పుట్టు పూర్వోత్తరాలు, కర్త: రెంటాల గోపాలకృష్ణ, విజయవాడ, ఆదర్శ గ్రంథ మండలి, 1967, 68 పు.

91. తెలుగు జాతీయాలు, 2 సంపు. కర్త: నాళము కృష్ణరావు, వ్యాఖ్య: కూచిభట్ల ప్రభాకర శాస్త్రి, ఘట్టి లక్ష్మీనర్సింహశాస్త్రి, తెనాలి. లక్ష్మీ గ్రంథ ప్రచారిణి, 1940, 3, 347, 3, 286 పుటలు.

92. నుడి నానుడి, కర్త: తిరుమల రామచంద్ర, విజయవాడ, విశాలాంధ్ర ప్రచురణాలయం, 1963, 167 పుటలు.

93. పదబంధ పారిజాతము 2 సంపు. కర్తలు: నార్ల వెంకటేశ్వరరావు, విద్వాన్ విశ్వం, తిమ్మావఝుల కోదండరామయ్య, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1959, 1961, 26, 864, 18, 886 పు.

## పద ప్రయోగ కోశాలు

94. తాళ్ళపాకవారి పలుకుబళ్ళు కర్త: రామలక్ష్మి ఆంధ్ర, సహాయకులు: ఎం.వి.ఎల్.నరసింహారావు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1971–16, 553 పు.

95. తిక్కన పద ప్రయోగకోశము 2 సంపు. కర్తలు: అబ్బూరి రామకృష్ణరావు, భద్రిరాజు కృష్ణమూర్తి, దివాకర్ల వెంకటావధాని, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1971, VIII 1114 పు.

96. నన్నయ నుడులు(చెయిది పొడలు) కర్త: మారేపల్లి రామచంద్రశాస్త్రి, విశాఖపట్నం, కవితా సమితి, 1967, 4, 222 పు.

97. నన్నయ పద ప్రయోగకోశము, కర్తలు: అబ్బూరి రామకృష్ణరావు, దివాకర్ల వెంకటావధాని, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1960, 4, 495 పు.

98. నన్నెచోడ పద ప్రయోగ సూచిక. కర్త: దివాకర్ల వెంకటావధాని, అబ్బూరి రామకృష్ణరావు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1962, 4 పు.

99. శ్రీనాథ పద ప్రయోగ కోశము 2 సంపు. కర్తలు: ఖండవల్లి లక్ష్మీరంజనం, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1966, 1971, 9, 1150 పు.

100. యజుర్వేదాను క్రమణికలు, కర్త: అన్నే కేశవార్యశాస్త్రి, హైదరాబాదు, దయానంద వేదానుసంధాన సదనము, 1962, 6, 170 పు.

## ద్విభాషా నిఘంటువులు

101. గెల్లెట్టీ తెలుగు డిక్షనరీ, కర్త: గెల్లెట్టీ, లండన్, ఆక్సుఫర్డు యూనివర్సిటీ ప్రెస్, 1933, 434 XVII, 434 పు.

102. డిక్షనరీ ఆఫ్ ద తెలుగు లాంగ్వేజ్, కర్త: అలెగ్జాండర్ డంకన్ క్యాంబెల్, మద్రాసు, పోర్టు సెంట్ జార్జి కాలేజీ, 1821, 6, 602, V పు. 1848లో పునర్ముద్రణ.

103. తెలుగు ఇంగ్లీషు దీపిక, కర్త: పెద్దాడ చిట్టి రామయ్య, కాకినాడ, కాకినాడ ముద్రాక్షరశాల, 1879, 96 పు.

104. తెలుగు, ఇంగ్లీషు నిఘంటువు, కర్త: పాలూరి శంకరనారాయణ, మద్రాసు, మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1964, 8, 1372 పు. తొలి ముద్రణ 1900.

105. తెలుగు. ఇంగ్లీషు నిఘంటువు, కర్త: మోరిస్(పూర్తి సమాచారం అలభ్యం)

106. తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీ కర్త: రెవరెండ్ పీటర్ పెర్సివల్, మద్రాసు, కర్త: 1862, 3, 484 పు.

107. తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీ కర్త: విలయం బ్రౌన్, మద్రాసు, కల్చరల్ బుక్స్ లిమిటెడ్, 1953. 37, 378 పు. తొలి ముద్రణ 1818.

108. తెలుగు నిఘంటువు, కర్త: హిల్లర్స్, రాజమండ్రి, కర్త: 1900, పూర్తి సమాచారం అలభ్యం.

109. ప్రాచీనాంధ్ర శాసనాలు, కర్త: బూదరాజు రాధాకృష్ణ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్: సాహిత్య అకాడమీ, 1971. CIX 521 పు.

110. బ్రౌణ్య తెలుగు నిఘంటువు, కర్త: ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1966, 23, 1331, 32, 131 పు. తొలి ముద్రణ 1852.

111. బ్రౌణ్య మిశ్ర భాషా నిఘంటువు, కర్త: ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్, మద్రాసు, క్రిస్టియన్ నాలెడ్జి సొసైటీ ప్రెస్, 1854, CXVII, 131 పు. ఇది కూడ పై నిఘంటువులో అనుబంధంగా ప్రచురింపబడింది.

## ఇంగ్లీషు-తెలుగు

112. అజంతా స్టాండర్డు ఇంగ్లీషు తెలుగు నిఘంటువు. ఢిల్లీ, అజంతా ప్రకాశన్, 1970.

113. అధికారిక ఆంగ్ల పదములకు తెలుగు సమానార్థకములు(అఫీషియల్ ఇంగ్లీషు ఫ్రేజెస్ అండ్ దెర్ యీక్వలెంట్స్), హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ, 1963, 4, 64 పు.

114. ఆంగ్లో తెలుగు డిక్షనరీ రెవరెండ్ పీటర్ పెర్సివల్, మద్రాసు స్కూల్ బుక్ అండ్ లిటరేచర్ సొసైటీ డిపో, 1886, 4, 224 పు.

115. ఆంగ్లో తెలుగు ఫ్రేజ్ డిక్షనరీ కర్త:యన్.వి.రాఘవాచార్యులు, విజయవాడ, కర్త: 1908, 2, 127 పు.

116. ఇంగ్లీషు తెలుగు నిఘంటువు, లండన్ మాక్మిలన్ అండ్ కో. 1921, 4, 233 పు.

117. ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ కర్త:పాలూరి శంకర నారాయణ, మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1972, 8, 1600 పు. తొలి ముద్రణ 1897.

118. ఇంగ్లీషు తెలుగు మీడియం డిక్షనరీ, కర్త: పాలూరి శంకర నారాయణ, విజయవాడ, వెంకట్రామా అండ్ కో, 1965. తొలి ముద్రణ 1936. దీనికి సంగ్రహ ప్రతి కలదు.

119. ఇంగ్లీషు తెలుగు నిఘంటువు(డిక్షనరీ ఆఫ్ ఇంగ్లీష్/ అండ్ తెలుగు) ఈ సంపు. కర్త: జాన్ కార్ని కొమారిస్, మద్రాసు, ఎస్సెలమ్ హెరాల్డ్ ప్రెస్, 1835, 1839, 586 పు.

120. ఇంగ్లీషు-తెలుగ నిఘంటువు, కర్త: నందిరాజు చలపతిరావు, ఏలూరు, మంజువాణి ప్రెస్, 1900.

121. ఇంగ్లీషు తెలుగు నిఘంటువు, కర్త: డి.త్రివిక్రమరావు, తెనాలి, లక్ష్మి గ్రంథ మండలి, 1941, 10, 417 పు.

122. జ్యోతి పిక్టోరియల్ మీడియం డిక్షనరీ కర్త: చల్లా రాధాకృష్ణశర్మ, నెల్లూరు ఎ.ఎల్.రెడ్డి, 1971, 530 పు. తొలి ముద్రణ 1964.

123. దాచేపల్లి స్టాండర్డు డిక్షనరీ కర్త: కె.వి. రాధాకృష్ణశాస్త్రి, అనుబంధం, ఎం.వెంటేశ్వరరావు, సికింద్రాబాదు, దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్స్, 1961, 14, 672 పు.

124. న్యూ మెథడ్ డిక్షనరీ, కర్త: జి.లక్ష్మీ నరసింహ శర్మ, హైదరాబాదు, సరస్వతీ బుక్ డిపో, 1968, 336 పు.

125. పయొనీర్ ఇల్యుస్ట్రేటెడ్ డిక్షనరీ, ఢిల్లీ, జె.సంత్‌సింగ్ అండ్ సన్స్(1968), 6, 473 పు.

126. బాల సరస్వతీ పిక్టోరియల్ మీడియమ్ డిక్షనరీ, కర్త: మల్లంపల్లి సోమశేఖర శర్మ, మోచర్ల జానకిరామశర్మ, కర్నూలు, బాల సర్వసతీ బుక్ డిపో, 1962, 11, 900, 211 పు. దీనికి సంగ్రహ ప్రతి లేదు.

127. మణీస్ స్టాండర్డ్ డిక్షనరీ, కర్త: కె.వి. రాధాకృష్ణశాస్త్రి, మద్రాసు, ఎ.ఎస్.మణి అండ్ కో., 1956, 425 పు.

128. బ్రౌణ్య ఇంగ్లీషు నిఘంటువు, కర్త: ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్, మద్రాసు, క్రిస్టియన్ నాలెడ్జి సొసైటీ ప్రెస్, 1895, 42, 1392 పు. తొలి ముద్రణ 1853.

129. లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ, మద్రాసు, లిటిల్ ఫ్లవర్ కంపెనీ, 1971, 318, 124 పు. తొలి ముద్రణ 1951, దీనికి సంగ్రహ ప్రతి ఉన్నది.

130. శ్రీవెంకటేశ్వర ఇంగ్లీషు తెలుగు నిఘంటువు, అముద్రితం. హైదరాబాదు, తెలుగు అకాడమీ దీనిని ప్రచురించవచ్చును.

131. సమానార్థ వ్యతిరేకార్థ పద నిఘంటువు(ఇంగ్లీషు-తెలుగు), కర్తలు: బోయి భీమన్న, పి.ఎస్.ఆర్. అప్పారావు, అడపా రామకృష్ణరావు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1973, 4, 287, 76 పు.

132. సరస్వతీ ఇంగ్లీషు - తెలుగు పాకెట్ డిక్షనరీ, రాజమండ్రి, అద్దేపల్లి అండ్ కో.

133. సింప్లిఫైడ్ డిక్షనరీ,, కర్త: పి.బెంజమన్ భారతి, అముద్రితం. ప్రతి హైదరాబాదు, భారత గుణ వర్ధక సంస్థలో ఉన్నది.

134. స్వస్తిక్ డిక్షనరీ, కర్త: ఎం.హనుమంతరావు, రాజమండ్రి, స్వస్తిక్ బుక్ డిపో, 1969, 636, 164 పు.

## తెలుగు-సంస్కృతం

135. ఆంధ్ర సంస్కృత కోశము, కర్తలు: పుల్లెల శ్రీరామచంద్రుడు, కప్పగంతులు లక్ష్మణశాస్త్రి, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1971, 3, 538 పు.

136. ఆంధ్ర సంస్కృత నిఘంటువు, కర్త: కాశీ కృష్ణాచార్య, గుంటూరు, 1949, 4, 147 పు.

## సంస్కృతం-తెలుగు

137. అకారాద్యమర నిఘంటువు, కర్త: కొత్తపల్లి సుందరరామయ్య, సంపా: గాడేపల్లి కుక్కుటేశ్వరరావు(అముద్రితం)

138. అమరకోశము లేక నామలింగాను శాసనము, కర్త: అమరసింహుడు, కడప, రాయలు అండ్ కో, 1951, 10, 584 పు.

139. మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1922, 396 పు.(సటీక)

140. వ్యాఖ్య: దామపుర వెంకట సుబ్బశాస్త్రి, మద్రాసు, వ్యాఖ్యాత, 1863, 399 పు.(సటీక)

141. ... 1861, 394 పు.(సటీక)

142. సంపా: కలానిధి తిరువెంకటాచార్య, అనుక్రమణిక-సరస్వతి తిరువెంకటాచార్య, మద్రాసు, సంపాదకుడు, 1861(సటీక)

143. అమర పదార్థ చంద్రికా సహితం, మద్రాసు, కళా ప్రెస్, 1867, 387 పు.

144. సంపాద: యం.బి. శ్రీనివాసయ్యంగార్, మద్రాసు, సంపాదకుడు, 1900, 30 పు. ఇంగ్లీషు, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో టీక.

145. ... సంపాద: సరస్వతి వెంకట సుబ్బరాయశాస్త్రి, మద్రాసు, సంపాదకుడు, 1904, 427 పు.(సటీక). ఇంగ్లీషు సమానార్థకాలతో సహా.

146. సంపాద: తంజనగరం తేవప్పెరుమాళ్ళు. మద్రాసు, వేమూరు వెంకటకృష్ణమసెట్టి అండ్ సన్స్ 424 పు.

147. గురు బాల ప్రబోధిక యను నామలింగాను శాసన వ్యాఖ్యానరత్నము అమర కోశాధర్మమనెడు శబ్దసూచికా రత్న సహితం, పరి: వాధూల

వీరరాఘవాచార్యులు, మద్రాసు, భాస్కర్ని యెతిరాజులు శెట్టి, 1908, 99, 378.

148. గురుబాల ప్రబోధిక, 1928.

149. మేదినీ కోశము లేక నానార్థ శబ్దకోశము కర్త మేదినీకరుడు, మద్రాసు వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1932, 10, 534 పు.

150. ధనంజయ నిఘంటువు, కర్త: ధనంజయుడు టీక, పంచాంగము దేవరాజు పెరుమాళ్ళయ్య, మద్రాసు, సత్పసాధిని కార్యాలయం, 1900, 62 పు. (సటీక)

151. మద్రాసు వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1933, 70, 20 పు.

152. నానార్థ రత్నమాల, కర్త: ఇరుపగ దండనాథుడు, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1963. 167 పు. తొలి ముద్రణ 1916.

153. విశ్వకోశము లేక విశ్వ ప్రకాశము కర్త: మహేశ్వరసూరి, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1958 XI 348, 46పు. (సటీక)

154. టీక: మొదలి అప్పన్న శాస్త్రులు, కాకినాడ, సుజన రంజనీ ముద్రణాలయం, 1913, 8, 510, 4 పు.

155. వైజయన్తి, కర్త: యాదవ ప్రకాశుడు, టీక: బులుసు వెంకటరమణయ్య, శ్రీభాష్యం అప్పలాచార్య, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్, 1958, 6, 303, 342 పు.

156. శబ్ద రత్నాఘణము కర్త: ఆమండి వ్యాసమూర్తి శాస్త్రి, రాజమండ్రి, కర్త: 1934, 4, 488 పు.

157. శబ్దార్థ కల్పతరువు, కర్త: మామిడి వెంకటాచార్యులు, పరి: శుద్ధ చైతన్య స్వామి, మచిలీపట్నం, వాసవీ గ్రంథ ప్రచురణ సమితి, 1961, 64, 1631, 27పు.

158. సంస్కృత పదోక్తి, కర్త: ములుమల్లు నాగభూషణశాస్త్రులు, మద్రాసు, ఆనంద ముద్రాక్షరశాల, 1898, 76 పు.

159. సంస్కృత శబ్దార్థ కల్పతరువు, కర్త: ముడుంబ తిరువెంకటాచార్యులు, టీక: పువ్వాడ వెంకటరావు, మద్రాసు, వర్తమాన తరంగిణీ ముద్రాక్షరశాల, 1872, 8, 625 పు.

160. సంస్కృతాంధ్ర నామ సంగ్రహము, కర్త: రేవళ్ళ సూర్యనారాయణ, సికింద్రాబాదు, కర్త: 1969, 72 పు.

161. సంస్కృతాంధ్ర నిఘంటువు, కర్త: పాప శ్రీనివాస రామానుజాచార్యులు, పరి: మాంసు వెంకయ్యశాస్త్రి, ఉత్పల వెంకట రంగాచార్యులు, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1958, 4, 490, తొలి ముద్రణ 1942.

162. సంస్కృతాంధ్ర శబ్ద రూప రహస్య ధర్మమ్, కర్త: చింతా సుందరరామశాస్త్రి, మచిలీపట్నం, స్వధర్మ ప్రకాశిని, 1877, 120 పు.

163. సంస్కృతాంధ్ర నిఘంటువు, కర్త: వెచ్చా వెంకట శేషయ్య.

164. సంస్కృతాంధ్ర సంఖ్యార్థ బోధిని. కర్త: భాగవతుల లక్ష్మీపతి శాస్త్రి, తెనాలి, రైతు ముద్రణాలయం, 1924, 8, 27 పు.

165. సర్వ శబ్ద సమ్మోధి వ్యాఖ్యోయమ్, కర్త: పరవస్తు శ్రీనివాసాచార్య, మద్రాసు, కళా విద్యాఖ్య ముద్రాక్షర శాల, 1875, 20, 1064, 12 పు.

[illegible] హెూరావళి, కర్త: పురుషోత్తమదేవ, టీక: పైడిమట్టి మృత్యుంజయశాస్త్రి, శేషాద్రి రమణ కవులు, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 75 పు.

## తెలుగు-హిందీ

167. ఆంధ్ర హిందీ నిఘంటువు, కర్త: కోమాండూరి శఠకోపం, కాకినాడ, కర్త: 1954, 4, 20, 310 పు.

168. తెలుగు హిందీ కోష్, కర్త: (శ్రీమతి) పి.సి.కామాక్షీరావు, మద్రాసు, దక్షిణ భారత హిందీ ప్రచారసభ, 1960, 4, 300 పు.

169. తెలుగు హిందీ నిఘంటువు, కర్త: జంధ్యాల శివన్నశాస్త్రి, మద్రాసు, హిందీ సాహిత్య సమ్మేలన్ ప్రచార్ కార్యాలయ్, రక్షాక్షి శ్రావణ పూర్ణిమ IX 90, 79, 90 పు.

170. తెలుగు హిందీ కోశ్, కర్త: అయాబత్తుల హనుమచ్ఛాస్త్రి, ప్రయాగ. హిందీ సాహిత్య సమ్మేళన్, 1970, 12, 314 పు.

## హిందీ-తెలుగు

171. అజంతా స్టాండర్డు డిక్షనరీ, ఢిల్లీ, అజంతా ప్రకాశన్, 1970, 448 పు.

172. రాయల హిందీ తెలుగు శబ్ద కోశము, కర్త: (శ్రీమతి) పి.సి.కామాక్షీరావు, కడప, రాయలు అండ్ కో, 1959, 4, 522 పు.

173. శబ్ద సింధు, కర్తలు సాగి సత్యనారాయణ, రాజమండ్రి, విజయభారతీ పబ్లిషర్సు, 1951, 8, 1278పు, 7500 పదాలు.

174. సచిత్ర హిందీ తెలుగు కోశ్, కర్త: చావలి సూర్యనారాయణమూర్తి, కర్నూలు, బాలసరస్వతీ బుక్ డిపో, 1968, 4, 544 పు.

175. హిందీ తెలుగు కోశ్, కర్త: జె.శివన్నశాస్త్రి, మద్రాసు, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, 1966, 552, 23 పు.

176. హిందీ తెలుగు నిఘంటువు, కర్త: జె.శివన్నశాస్త్రి, మద్రాసు, హిందీ సాహిత్య సమ్మేళన్ ప్రచార కార్యాలయం, 1966, 16, 465 పు.

177. హిందీ తెలుగు నిఘంటువు, కర్త: పొక్కులూరి రామచంద్రశర్మ, రాజమండ్రి, కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్, 1967, 4, 603 పు.

178. హిందీ తెలుగు ముహావర్ కోశ్, కర్త: యలమంచిలి వెంకటప్పయ్య, తెనాలి, మోదరన్ పబ్లిషర్సు.

179. హిందీ తెలుగు శబ్ద సంగ్రహ. కర్త: ఎమ్.ఎన్.రావు, విజయవాడ, కల్యాణి పబ్లిషర్సు, 1951, 3, 484, 76 పు.

180. హిందీ శబ్దార్థబోధిని, కర్త: ఎం.విశ్వనాథమ్, కర్నూలు, బాలసరస్వతీ బుక్ డిపో, 1949, 488 పు.

181. హిందీ వర్డ్సు కామన్ టు ఇండియన్ లాంగ్వేజెస్ 2 భాగం. న్యూఢిల్లీ, భారత విద్యా విజ్ఞాన పరిశోధన మంత్రిత్వ శాఖ, 1958, 4, 114 పు.

## తెలుగు-ఉర్దూ

182. తెలుగు ఉర్దూ నిఘంటువు కర్త: కె.గోపాలకృష్ణరావు, హైదరాబాదు, అంజుమన్ తరఖ్కీ ఉర్దూ, 1960, 4, 259 పు.

183. తెలుగు హిందుస్థానీ నిఘంటువు, కర్త: అయితంరాజు కొండలరావు, సికిందరాబాదు, వెంకట్రామా అండ్ కో. 1954, 1133 పు.

184. శబ్దార్థ చింతామణి కర్త: తాటికొండ తిమ్మారెడ్డి దేశాయి, మద్రాసు, ఆనంద ముద్రాక్షరశాల, 1906, VIII, 382 పు.

## ఉర్దూ-తెలుగు

185. ఉర్దూ తెలుగు నిఘంటువు, కర్త: అయితంరాజు కొండలరావు, వరంగల్, మదర్ వి.రాఘవరావు, అయితంరాజు కొండలరావు, 1938, 6, 653, 204 పు.

186. ఉర్దూ తెలుగు కోశము, కర్త: దత్తాత్రేయ నీల్‌కంఠ్ పాండవ్, హైదరాబాదు, సుజామి ప్రెస్(1910) 272 పు.

187. ఉర్దూ తెలుగు కోశం, 1890లో హైదరాబాదులో ప్రచురింపబడింది.

188. ఉర్దూ తెలుగు నిఘంటువు, కర్త: బిరుదురాజు రామరాజు, హైదరాబాదు, అంజుమన్ తరక్కీ ఉర్దూ, 1926, 507 పు.

189. బహార్-ఉల్-లుగాత్, కర్త: వెంకట సింహాదరీ గజపతి రాజా వాత్స్యాయన్, 1895, 112 పు.

## తెలుగు తమిళం

190. విద్యామాలిక, కర్త: ఎస్.కృష్ణస్వామి అయ్యర్, మద్రాసు, కర్త: 1925, 61 పు.

191. సంప్రదాయ అకారాది అను ద్రావిడాంధ్ర నిఘంటువు, కర్త: కందాళై శేషాచార్యులు, గుంటూరు, వేదాన్త ముద్రాక్షర శాల, 1939, 4, 482 పు.

## తెలుగు-మరాఠీ

192. ఉపయుక్త శబ్దదసార్ సంగ్రహ్, కర్త: త్యంబర్ గోవింద్ కిరానే, బొంబాయి ఆత్మారాం కాన్హోబా, 1879.

## తెలుగు-కన్నడం

193. తెలుగు కన్నడ నిఘంటువు, కర్త: కె.సుబ్బరామప్ప(అముద్రితం)

## తెలుగు-సవర

194. తెలుగు సవర నిఘంటువు, కర్త: గిడుగు వెంకట రామమూర్తి, మద్రాసు, మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ, 1914, 4, 108 పు.

## తెలుగు-రష్యన్

195. తెలుగు రష్యన్ నిఘంటువు, సంపా: ఉప్పల లక్ష్మణరావు, మాస్కో సోవియట్ విజ్ఞాన సర్వస్వ ప్రచురణాలయం, 1972, 744 పు.

## పలు భాషలు

196. ద్రవిడియన్ ఎటిమోలాజికల్ డిక్షనరీ, కర్త, థామస్ బరో, లుంచి ఎమెనో, మద్రాసు, ఆక్సుఫర్డు యూనివర్సిటీ ప్రెస్, 609.

197. ద్రవిడియన్ కంపేరిటివ్ వొకాబ్యులరీ 1 ద్రావిడ భాషా సామ్యాపద కోశం, సంపా: ఆర్.టి. సేతుపిళ్లై, తదితరులు, మద్రాసు, మద్రాసు విశ్వవిద్యాలయం, 1959, 178 పు.

198. ద్రావిడ భాషా సామ్యములు, కర్త: వఝుల చిన సీతారామస్వామిశాస్త్రి, విజయనగరం, కాకరపర్తి వెంకట సీతమ్మ, 1959, 183 పు.

199. త్రిభాషా మంజరి లేక సేజుబానీ, కర్త: ఈమని సీతారామస్వామి, మచిలీపట్నం, శ్రీధామ ప్రెస్, 1890, 32 పు. తెలుగు, హిందీ పార్సీ భాషలు.

200. నాలుగు భాషల నిఘంటువు, కర్త: దాసరి లక్ష్మణస్వామి, కాకినాడ, 1924, 4, 223 పు. తెలుగు, హిందుస్థానీ, ఇంగ్లీషు, తమిళ భాషలు.

201. భారతీయ వ్యవహార కోశ్, కర్త: విశ్వనాథ్ దినకర్ నవవాణే, బొంబాయి త్రివేణి సంగమ్, 1961,(18) 873 పు. పదహారు భారతీయ భాషలు.

202. దక్షిణ భాషా నిఘంటువు, మద్రాసు, దక్షిణ భాషా పుస్తక సంస్థ, ఆంగ్లం, తెలుగు, తమిల, మలయాళ, కన్నడ భాషల నిఘంటువు, అసంపూర్తి అముద్రితం.

## పద సూచికలు

203. ఇంగ్లీషు తెలుగు ఒకాబ్యులరీ (ఆంగ్ల శబ్దార్థ దీపిక), రాజమండ్రి, కొండపల్లి, వీరవెంకయ్య అండ్ సన్స్, 1951, 104 పు.

204. ఇంగ్లీషు భాషా మంజరి, ఇంగ్లీషు తెలుగు ఒకాబ్యులరీ, మద్రాసు, 132 పు.

205. ఇంగ్లీషు, తెలుగు ఒకాబ్యులరీ, మద్రాసు, క్రిస్టియన్, వర్ణాకులర్ ఎద్యుకేషన్ సొసైటీ, 1862, 81 పు.

206. ఒకాబ్యులరీ ఇంగ్లీషు, తెలుగు కర్త: జె.నికోలస్, 1841, 2 భాగ.

207. ఒకాబ్యులరీ, ఇంగ్లీషు తెలుగు, కర్త: వీరస్వామి మొదలియార్, 1873.

208. కేనరీస్ ఒకాబ్యులరీ, ఇంగ్లీషు తెలుగు ఒరియా ఒకాబ్యులరీ, కర్త: రంగాభట్ల గున్నయ్యశాస్త్రి, బెర్హంపూరు, రచయిత, 1903, 32 పు.

209. కేనరీస్ ఒకాబ్యులరీ, కర్త: నీలం చందులాలా, మద్రాసు, కళానిలయ ముద్రాక్షరశాల, 1883, 48 పు.

210. తమిళం తెలుగు ఇంగ్లీషు ఒకాబ్యులరీ, కర్త: బహుజనపల్లి సీతారామాచార్యులు, మద్రాసు, కర్త, 1874.

211. తెలుగు, ఇంగ్లీషు ఒకాబ్యులరీ, కర్త, కె.చెంగల్వరాజు, మద్రాసు, కర్త: 1886.న

212. తెలుగు, కన్నడ ఒకాబ్యులరీ, 1883.

213. తెలుగు తమిళం హిందుస్థానీ ఇంగ్లీషు వొకాబ్యులరీ, 1883.

214. తెలుగు తమిళ ఇంగ్లీషు హిందుస్థానీ ఒకాబ్యులరీ, బెంగళూరు, 1891, 44 పు.

215. పంచకాషాయ ఒకాబ్యులరీ, కర్త: బి.రాజగోపాలశ్రేష్ఠి, బళ్ళారి, కర్త, 1887, తెలుగు, కన్నడం, తమిళం, ఇంగ్లీషు, హిందుస్థానీ భాషలు.

216. పాషిషా ఒకాబ్యులరీ, మద్రాసు, 1884, 91పు. తమిళం, తెలుగు, ఇంగ్లీషు, హిందుస్థానీ భాషలు.

217. బుల్డర్సు ఒకాబ్యులరీ, కర్త: టి.ఎన్.వీరాస్వామి మొదలియార్, మద్రాసు, హిగిన్ బాతమ్స్, 1889. 8, 78 పు.

218. షడ్భాషా చంద్రిక.

219. షడ్భాషా మంజరి, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ 1937, 111 పు. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ, ఇంగ్లీషు భాషలు.

220. శబ్దార్థ చంద్రిక, కర్త: యం. మొదలియార్, మద్రాసు, కర్త, 1896, 96 పు. తెలుగు, కన్నడ, తమిళం, ఇంగ్లీషు, హిందుస్థానీ, మరాఠీ భాషలు.

221. స్టాండర్డు ఒకాబ్యులరీ, కర్త: టి.ఎ.స్వామినాథయ్యర్, మద్రాసు, కర్త, 348 పు. ఇంగ్లీషు-తెలుగు భాషలు.

222. స్టూడెంట్సు ఒకాబ్యులరీ, కర్త: బహజనపల్లి సీతారామాచార్యులు, మద్రాసు కళారత్నాకర ప్రెస్, 1874, 70 పు.

223. హిందుస్థానీ ఒకాబ్యులరీ, కర్త, చందులాలా, పరి-ఆర్కాడుదే పార్థసారథి చెట్టి, మద్రాసు, కళా నిలయ ముద్రాక్షరశాల, 1883, 96 పు.

224. హిందుస్థానీ ఇంగ్లీషు తెలుగు ఒకాబ్యులరీ, మద్రాసు, పి.పెర్సివల్, 1873.

# విషయ నిఘంటువులు

## తెలుగు-తెలుగు

225. ఆంధ్ర మీమాంస పరిభాష. కర్త: కూచిమంచి గోపాలకృష్ణమూర్తి, అమలాపురం, కూచిమంచి రామమూర్తి, 1929, 15, 77 పు.

226. ఆయుర్వేద పరిభాష, కర్త: డి.గోపాలాచార్యులు, మద్రాసు, ఆయుర్వేద యోగాశ్రమము, 1913, 16, 160 పు.

227. ఆయుర్వేదీయ శబ్ద సంగ్రహము, కర్త: ముక్కామల వెంకటశాస్త్ర&ఇత, విజయవాడ, ఆయుర్వేద పరిషత్తు, 1960, 78 పు.

228. యూనాని మూలికా తెలుగు నిఘంటువు, కర్త: బిస్మిల్లా హిర్రహమాని ర్రహీం 1931, 96 పు.

229. వైద్యక పరిభాష, కర్త: శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, రాజమండ్రి, అద్దేపల్లి అండ్ కో, 1948, 256 పు.

230. వైద్య నిఘంటిక పద పారిజాతము, కర్త: గురుజాడ శ్రీరామమూర్తి, (మద్రాసు), పిడుగు అప్పారావు, 1887.

231. వైద్య నిఘంటువు, సంపా: వేటూరి శంకరశాస్త్రి, మద్రాసు, మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, 1950, 12, 108 పు.

232. షడ్రస నిఘంటువు అనునామాంతరము గల అభిదాన రత్నమాల, మద్రాసు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1908, 4, 12, 88 పు.

233. సంకేత పదకోశము, కర్త: ఆర్.ఆర్.హరి, హైదరాబాదు, నిజాం కళాశాల, 1973, 16; 308 పు.

234. సంఖ్యానామార్థ ప్రకాశిక, కర్త, కనుపర్తి వెంకటరామ శ్రీవిద్యానంద నాథులు, మద్రాసు, శ్రీమదుమా మహేశ్వర ముద్రాక్షరశాల, 1894, 204 పు.

235. సంగీత శబ్దార్థ చంద్రిక, కర్త: అరిపిరాల సత్యనారాయణమూర్తి, విజయవాడ, కర్త, 1954, 24, 514, 53 పు.

## సంస్కృతం-తెలుగు

236. సంస్కృత శబ్దార్థ దీపిక, కర్త, వీటూరి వాసుదేవశాస్త్రి, రాజమండ్రి, అద్దేపల్లి అండ్ కో, 1959, వస్తు గుణ ప్రకాశికకు అనుబంధం 1119-1116 పు.

## తెలుగు-ఇంగ్లీషు

237. గ్రంథాలయ పరిభాష, కర్త, వెలగా వెంకటప్పయ్య(అముద్రితం)

238. తెలుగు బైబులు నిఘంటువు. 6 సంపు. రెవరెండ్ జె.ఎబర్లీ, రెవరెండ్ ఫిలిప్, పి.బి.పాల్, మద్రాసు, క్రిస్టియన్ లిటరేచర్ సొసైటీ ఫర్ ఇండియా 1927, 1227 పు.

239. ట్రాన్స్‌లేషన్ గైడ్, మద్రాసు, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1925, 224, 201 పు.

240. హేలర్స్ తెలుగు నిఘంటువు, కర్త: పి.హేలర్, 1900.

## ఇంగ్లీషు-తెలుగు

241. ఆంగ్ల ఆంధ్ర వైద్య నిఘంటువు,ర కర్త: వేమవరపు వెంకటరమణశర్మ, కొత్తపేట, విజ్ఞాన ప్రచార నిలయం, 1965, 200పు.

242. కలెక్షన్ ఆఫ్ తెలుగు సేయింగ్ అండ్ ప్రోవెర్బ్స్ బేరింగ్ ఆన్ అగ్రికల్చర్, మద్రాసు, మద్రాసు ప్రభుత్వ ముద్రణాలయం, 1915, 34 పు.

243. గణిత పారిభాషిక పదములు, కర్త: వి.తిరువెంకటాచార్య, రాజమండ్రి, అద్దేపల్లి అండ్ కో, 1950, 130 2 పు.

244. గ్రంథ పరిభాష, కర్త: వెలగా వెంకటప్పయ్య(అముద్రితం).

245. తెలుగు ఈక్వలెంట్స్ ఆఫ్ ఇంగ్లీష్ టరమ్స్, మద్రాసు, ప్రభుత్వ ముద్రణాలయం, 1932-33.

246. పదార్థ విజ్ఞాన శాస్త్ర పారిభాషిక నిఘంటువు, కర్త: పబా లంకేశ్వరరావు, వాల్తేరు, ఆంధ్ర విశ్వకళా పరిషత్తు, 1938, 102 పు.

247. పారిభాషిక పదకోశము, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సచివాలయం 1961, 33, 819 పు.

248. పారిభాషిక పదకోశము, కర్త: తిరుమల వెంకట రంగాచార్యులు, మద్రాసు, ఆంధ్ర గ్రంథమాల, 1936, 8, 244 పు.

249. పారిభాషిక పదకోశము, హైదరాబాదు, తెలుగు అకాడమీ, అర్థశాస్త్రము, 35 పు. 1973.

250. అలంకార శాస్త్రము, అముద్రితం.

251. గణిత, సాంఖ్యక శాస్త్రాలు, 72 పు. 1973

252. గృహ నిర్వహణ శాస్త్రము, అముద్రితం.

253. చరిత్ర, రాజనీతి శాస్త్రము, ప్రభుత్వ పాలనశాస్త్రము.

254అ. పౌర శాస్త్రము, 56 పు. 1973.

254. జంతు శాస్త్రము, 140 పు. 1973.

255. తర్క శాస్త్రము, తత్త్వశాస్త్రము, మనోవిజ్ఞాన శాస్త్రము 108 పు. 1973.

256. భాషా శాస్త్రము, 78 పు. 1973.

257. భూగోళ శాస్త్రము, భూ విజ్ఞాన శాస్త్రము 109 పు. 1973.

258. భౌతిక శాస్త్రము 40 పు. 1973.

259. రసాయన శాస్త్రము, 104 పు. 1973.

260. రంగస్థల శాస్త్రము(అముద్రితం).

261. వాణిజ్య శాస్త్రము, 214 పు. 1973.

262. వృక్షశాస్త్రము 52 పు. 1973.

263. వ్యాకరణం, ఛందస్సు(అముద్రితం)

264. సమాజ, సంఘ సంక్షేమ మానవ శాస్త్రాలు, 58 పు. 1973.

**ముఖ్య గమనిక:**

287 నుంచి 301 వరకుగల గ్రంథాలు తెలుగు అకాడమీ ప్రచురణలు.

265. వ్యవహార కోశము, కర్త: దిగవల్ల వెంకట శివరావు, విజయవాడ, కర్త: 1934, 8, 268 పు.

266. శాస్త్ర పరిభాష కర్త: దిగవల్ల వెంకట శివరావు, విజయవాడ, కర్త: 1934, 8, 386 పు.

267. శాస్త్ర పారిభాషిక పదకోశము, కర్త, ముసునూరి వెంకటశాస్త్రి(అముద్రితం)

268. సాంకేతిక పదకోశం, కర్త: కొండేపూడి లక్ష్మీనారాయణ, విజయవాడ, విశాలాంధ్ర, 1971, VII,236 పు.

269. వైద్య శారీరక శబ్దకోశము, కర్తలు: వేటూరి శంకరశాస్త్రి, ముదిగొండ గోపాలరావు, విజయవాడ, కమలా పబ్లికేషన్స్, 1969, 8, 220 పు.

## పలు భాషలు

270. గ్లాసరీ ఆఫ్ క్యాటలాగింగ్ కలకత్తా, 1 Astic, 1964 28 పు.

271. గ్లాసరీ ఆఫ్ జుడీషియల్ అండ్ రివిన్యూ టరమ్స్... హెచ్. హెచ్. విల్సన్, లండన్, డబ్ల్యు, ఎం. హెచ్. ఎల్లెన్ అండ్ కో,(1855), 28, 728 పు. పర్షియన్, హిందీ, సంస్కృతం, బెంగాలి, ఒరియా, మరాఠీ, గుజరాతీ, తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ భాషలు.

272. గ్లాసరీ ఆఫ్ లా టరమ్స్, మద్రాసు, ప్రభుత్వ ముద్రణాలయం, 1930. 125 పు. ఇంగ్లీషు, తమిళ, తెలుగు, కన్నడ మలయాళ భాషలు.

273. వైద్య శారీర శబ్ద కోశము, కర్త: వేటూరి శంకరశాస్త్రి, ముదిగొండ గోపాలరావు, విజయవాడ, కమలా పబ్లికేషన్స్, 1969, 8, 220 పు. ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు.

274. పండిత నిఘంటు, కర్త: వి.డి.పండిత, బెంగలూరు, కాటన్ ప్రెస్, 1913. 440 పు. కన్నడ, హిందీ, మరాఠీ, గుజరాతి, తెలుగు, తమిళ భాషలు.

275. వైదిక శబ్ద సింధు,ర ఉమేశ్ చంద్రగుప్త, కలకత్తా, కర్త: 1914, 1212 పు. లాటిన్, సంస్కృతం, హిందీ, తెలుగు, బెంగాలి భాషలు, తొలి ముద్రణ 1894.

Blank Page

# ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలు

* తెలుగు జాతి భాషా సంస్కృతులపై నేటి యువతరానికి ఆసక్తి కలిగించేలా ప్రణాళికలు తయారుచేయడం.
* ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒక వేదికపై చేర్చి భాషాసంస్కృతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం.
* తెలుగుభాష ప్రపంచ భాషలతో సరితూగేలా అంతర్జాలంలో ఉపయోగించడానికి చర్యలు చేపట్టడం.
* తెలుగు పాలన, బోధన, ప్రసార మాధ్యమ భాషగా వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం.
* తెలుగు వారి జానపద, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలకు, ప్రచారానికి ప్రణాళిక రూపొందించడం.
* తెలుగు జాతి ప్రాచీనతలను, ప్రశస్తిని వెలుగులోకి తేవడం.
* తెలుగు జాతి చరిత్రపై, భాషపై గ్రంథాలు ప్రచురించి కొత్త పారిభాషిక పదాలు తయారుచేయడం.
* తెలుగు భాషను అభ్యసించే వారికి సరళమైన శైలిలో పాఠ్యగ్రంథాలు, బోధనోపకరణాలు తయారు చేసే ప్రణాళిక రూపొందించడం.
* తెలుగు నేలపై గల చారిత్రక, ఆధ్యాత్మిక స్థలాలకు, పర్యాటక కేంద్రాలకు ప్రాచుర్యం కల్పించడం.

తెలుగు భాష వికాసం

తెలుగు సంస్కృతి ప్రకాశం

దేశ భాషలందు తెలుగు లెస్స